# తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
తెలుగు దిన పత్రిక
ఎడిటర్: పొల్లెపాక రాజేష్

వరంగల్ సంపుటి : 2 సంచిక : 188 శుక్రవారం 16 - 08 - 2024 పేజీలు : 08 వెల : 5



**విలేకరులు కావలెను**
తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా వెలవడుతున్న
తెలంగాణ ముచ్చట్లు దిన పత్రికలో
పనిచేయుటకు జిల్లా బ్యూరో, స్టాఫ్ రిపోర్టర్లు,
నియోజకవర్గ ఆర్.సి.లు, మండల స్థాయి రిపోర్టర్లుగా
పనిచేయుటకు ఆసక్తి, ఉత్సాహం కలిగిన
యువతి యువకులు కావలెను.
సీనియర్లకు ప్రాధాన్యత ఇవ్వబడును.
9493669669, 9391230209


## మాది ప్రజలు మెచ్చే పాలన

## బీఆర్ఎస్‌పై విమర్శలు గుప్పించిన జగ్గారెడ్డి



హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ పాలన ప్రజలు మెచ్చే విధంగా ఉందని టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి పేర్కొన్నారు. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిననాటి నుంచి 8 నెలల్లో పార్టీ పూర్తి నాయకత్వం ప్రజల్లోనే ఉందన్నారు. మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అధికారంలో ఉన్నప్పుడు ఏనాడూ ప్రజల వద్దకు వెళ్లలేదని ఆక్షేపించారు. హైదరాబాద్‌లో ఆయన గురువారం మాట్లాడుతూ.. "8 నెలలుగా కాంగ్రెస్ నాయకత్వం ప్రజల్లోనే ఉంది. గత పదేళ్లుగా ప్రజల మధ్య కేసీఆర్ ఏనాడూ రాలేదు. అందుకే ప్రజలు బీఆర్ఎస్‌ను ఓడించి కాంగ్రెస్‌ను గెలిపించారు. ప్రజలు నచ్చి, మెచ్చే పాలనను మా ప్రభుత్వం అందిస్తోంది. వారు ఇచ్చిన సమయాన్ని వృథా చేయట్లేదు. బీఆర్ఎస్ హయాంలో జరిగిన అవకతవకలు, లోపాలు అన్ని ఇన్నీ కావు. వాటన్నింటినీ సవరిస్తాం. తప్పు చేసిన వారికి శిక్ష పడేలా చేస్తాం. ఆ తప్పిదాలు మరోసారి జరగకుండా చూస్తాం. ఆగస్టు 15తో 2 లక్షల రుణమాఫీ పూర్తయింది. రుణమాఫీ కానివారెవరైనా మిగిలితే అందరికీ మాఫీ చేస్తాం. ఇంత స్పష్టంగా మా పాలన కొనసాగుతుంటే.. కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌రావు ప్రజలను అయోమయానికి గురి చేస్తున్నారు. అధికారం పోయే సరికి కేసీఆర్, కేటీఆర్, హరీశ్‌కు పిచ్చి లేస్తోంది. వారికి నిద్ర కూడా పట్టడం

మిగతా 2 లో

## భారత ప్రభుత్వం ప్రపంచానికే

# స్ఫూర్తిదాయకం




న్యూఢిల్లీ, **తెలంగాణ ముచ్చట్లు :** 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ఢిల్లీలోని చారిత్రాత్మక ఎర్రకోటలో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎర్రకోటపై జాతీయ జెండా ఎగురవేశారు. అనంతరం ఆయన ప్రజలనుద్దేశించి మాట్లాడారు.. వికసిత్ భారత్ థీమ్‌తో హర్ ఘర్ తిరంగా పేరుతో ఘనంగా స్వాతంత్ర్య వేడుకలు జరుగుతున్నాయని అన్నారు. దేశం కోసం పోరాడిన మహనీయులను స్మరించుకుందామని, దేశం కోసం జీవితాలనే పణంగా పెట్టిన మహనీయులు ఎందరో ఉన్నారని, భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకమని ప్రధాని మోదీ వ్యాఖ్యానించారు.

**వారికి దేశం రుణపడి ఉంది: ప్రధాని మోదీ**

మిగతా 2లో...

## హరీష్.. చీము, నెత్తురు ఉంటే

# రాజీనామా చెయ్!






తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్‌గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమండ్ చేశారు. అంతేకాదు.. 'హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు..

మిగతా 2లో...

## బ్రేక్ డ్యాన్స్ చేసుకోండనే ధైర్యం ఎలా వచ్చింది కేటీఆర్..?




2 లో

## వారి జోలికి ఎవరొచ్చినా

# ఊరుకోం




కాకినాడ, **తెలంగాణ ముచ్చట్లు :** డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో పాల్గొన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా కాకినాడ పోలీస్ పరేడ్ గ్రౌండ్‌లో పవన్ పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం పోలీసుల గౌరవవందాన్ని స్వీకరించారు డిప్యూటీ సీఎం. ఆపై ప్రజలనుద్దేశించి పవన్ ప్రసంగిస్తూ.. రాష్ట్రంలో శాంతిభద్రతలు గత వైసీపీ ప్రభుత్వంలో పూర్తిగా క్షీణించాయన్నారు.

2 లో

## పది వేల కోట్లు ఖర్చయినా మాట

# నిలబెట్టుకుంటాం



ఖమ్మం, **తెలంగాణ ముచ్చట్లు :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టుకి గోదావరి జలాలు తరలించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. జిల్లాలోని 6.74లక్షల ఎకరాలకు సాగునీరు అందించాలనే లక్ష్యంతో పని చేస్తున్నట్లు తుమ్మల తెలిపారు. వ్యవసాయానికి గోదావరి జలాలు అందించేందుకు భద్రాద్రి రాముడి సాక్షిగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాటిచ్చారని మంత్రి చెప్పారు. అందుకు అనుగుణంగా చర్యలు చేపట్టినట్లు ఆయన వెల్లడించారు. ఈ

మిగతా 2లో...

## రుణమాఫీ కాలేదనే రాహుల్ రాలేదు




## • కాంగ్రెస్‌పై కేటీఆర్ విమర్శలు

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** కాంగ్రెస్ సర్కార్ రూ.2 లక్షల రైతు

2లో



## ప్రధాని మోదీ నాయకత్వంలో

# భారత్ బలోపేతం

నెల్లూరు, **తెలంగాణ ముచ్చట్లు :** ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో భారతదేశం బలోపేతం అవుతుందని భారత మాజీ ఉపరాష్ట్రపతి ముప్పవరపు వెంకయ్య నాయుడు వ్యాఖ్యానించారు. దేశంలో కుల మతాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గౌరవంగా బతకాలని భారత తెలిపారు. వెంకటాచలం మండలం సరస్వతి నగర్‌లోని అక్షర విద్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో వెంకయ్య నాయుడు పాల్గొన్నారు. భారతదేశ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు

మిగతా 2వ పేజీలో..

# సంపాదకీయం

## మరీ ఇంత 'కళ' తప్పిందేమిటి తెలుగుదనం?

అప్పుడే ప్రకాశ్‌రాజ్ ప్రదర్శన అయిపోయి, జనం హాలు నుంచి బయటకు వస్తున్నారు. అద్భుతమైన ఏకాభినయం. దక్షిణభాషలలోని ప్రసిద్ధ కవిగీతాలను ఆలాపిస్తూ, ఆ వైవిధ్యంలో ఏకతను ధ్వనింపజేస్తూ అతను ప్రేక్షకులను ముగ్ధులను చేశాడు. మాట్లాడమనడమే అన్ని భాషలలోనూ అతని సందేశం. 'ఆడు, మాతాడు'! అనేక సృజనకళల ఆ మేళవింపు ప్రేక్షక శ్రోతల మనః ప్రపంచాన్ని ఉన్నతీకరించింది. అంతకు ముందు అదే ఆడిటోరియంలో వెంకటేశ్ కుమార్ హిందుస్థానీ గాత్ర సంగీత ప్రదర్శన జరిగింది. పొద్దున్నే ఎనిమిదిన్నరకు మొదలైన ఆ కచేరీకి జనం కిక్కిరిసిపోయారు. కన్నడ శైవ వచనాల ఆలాపనతో కూడిన ఆ మధుర గాత్రసంగీతంలో తలమునకలైన కళాభిమానులు పదినిమిషాల పాటు స్టాండింగ్ ఒవేషన్ ఇచ్చారు. మరి, ఈ రెండు ఆనందాలనూ అనుభవించిన గీతా రామస్వామి ఎందుకు అంత విచారంగా, కలవరంగా కనిపించారు? బెంగుళూరులోని కోరమంగళలో ఆగస్టు రెండో వారంలో మూడు రోజుల పాటు జరిగిన "బుక్ బ్రహ్మ సాహిత్యోత్సవం"లో గీతారామస్వామి పాల్గొన్నారు. తన 'హైదరాబాద్ బుక్ ట్రస్ట్' ప్రచురణలతో ఒక చిన్న స్టాల్‌ను కూడా ఆమె నిర్వహించారు. రచయితలలో, సాహిత్యాభిమానులలో ఎంతో ఉత్సాహాన్ని నింపిన ఆ ఫెస్టివల్ గీతారామస్వామిని దిగులులో ముంచింది. "చూశారా, ఈ కచేరీ, ఈ ప్రకాశ్‌రాజ్ అభినయం చూశారా, ఆడియన్స్‌ని చూశారా, మన తెలుగులో ఇటువంటివాళ్లెందుకు లేరు? ఇక్కడికి వచ్చిన పెరుమాళ్ మురుగన్, వసుధేంద్ర, జయమోహన్, సచ్చిదానందన్, ఒక్కొక్కరు ఎంతటి గొప్పవాళ్లు, వాళ్లు ఏ విషయాలు మాట్లాడుతున్నారో విన్నారా, తెలుగు నుంచి అటువంటి సాహిత్య వ్యక్తిత్వాలు వస్తున్నాయా? సాహి త్యాన్ని, కళలని ఇంతగా అభిమానించే సమాజం మనకెందుకు లేదు?" గీతా రామస్వామి బాధగా అంటున్నారు. అది ఆమె ఒక్కరి బాధ కాదు. తెలుగు నేల నుంచి అక్కడి కార్యక్రమంలో పాల్గొనడానికి వెళ్లిన వారంద రిలోనూ అవే ప్రశ్నలు. ఒకవైపు ఉదాత్తమైన, గంభీరమైన కళాసాహిత్య విషయాలను ఆనందిస్తూనే, గుండెలకు గుచ్చుకుంటున్న కించపాటుతో వారు నొప్పిపడ్డారు. మనవాళ్లు ఉట్టి వెధవాయలోయ్–, అన్న తెలివిడి కలిగి ఉండడంలోను, బాహాటంగా ఆ విషయాన్ని ఒప్పుకుంటూ ఆత్మ విమర్శ చేసుకుంటున్నామను కోవడంలోను తెలుగువాళ్లకు చాలా ప్రసిద్ధి ఉంది. అట్లా అనుకున్నాక, ఏమీ చేయకుండా ఊరుకోవడంలోనూ ప్రఖ్యాతి ఉంది. ఈ ప్రత్యేకతలు ప్రమాదవశాత్తూనో, పూర్వజన్మ కర్మ కారణంగానో సమకూరినవి కాదు. పూర్తి స్వార్జితాలు. సాంస్కృతిక జీవనంలోను, విలువల పాటింపులోను కొత్త పతనస్థాయిని, లేకితనంలో కొంగ్రొత్త పతాకస్థాయిని అందుకుంటున్న ప్రయాణం తెలుగువారిది. నెలకు రెండు సాహిత్యోత్సవాలు జరుపుకుంటామని, లక్షల మంది హాజ రవుతారని, కొత్త పుస్తకాలు వేలకు వేలు అమ్ముడుపోతాయని, పత్రికలు పాఠకసమ్మర్దంతో వర్ధిల్లుతున్నాయని కేరళనుంచి వచ్చిన ప్రతినిధులు చెబుతున్నప్పుడు ఆశ్చర్యం కలగదా? తెలుగు రాష్ట్రాల్లో సాహిత్యసభల్లో హాజరయ్యే జనాన్ని చూశారా? వారి సరాసరి వయస్సు ఎంతో గమనిం చారా? మరి కోరమంగళలో అంతమంది మిలీనియల్స్, జెన్‌జీలు సాహిత్యంతో ఎట్లా చెట్టపట్టాలు వేసుకున్నారు? నిత్యసాహిత్యోత్సవాలతో యునిసెఫ్ వారసత్వ సాహిత్యపట్టణంగా గుర్తింపు పొందిన కొజికోడ్‌లో సముద్రతీరంలో నవయవ్వనులు, యువకులు సీరియస్ సాహిత్యపఠ నంలో సేదతీరుతారని తెలుసునా? కర్ణాటకలో ఆధునిక కవిత్వంతో పాటు శివకవుల వారసత్వాలు, యక్షగానాది ప్రదర్శనకళలు, నాటకాలు కలసి నడుస్తాయని, సినిమాల్లోకి కూడా ప్రవహిస్తాయని తెలిసి అబ్బుర పడమా? తమిళనాట అణగారిన అస్తిత్వాల సాహిత్యం కొత్త వ్యక్తీకరణ లను, కొత్త పాఠకశ్రేణిని సృష్టిస్తోందని, ధిక్కారం కూడా నలుపుతో, నీలంతో, ఎరుపుతో పదునెక్కుతున్నదని ముచ్చటపడమా? ఇది కేవలం సాహిత్యానికి, పుస్తకపఠనానికి సంబంధించిన పోలిక కాదు. దక్షిణభారత భాషల సాహిత్యసమ్మేళనమే అయినా, అక్కడ తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వారికి తాము తగినంత దక్షిణులము కామేమో అని సందేహం కలిగితీరు తుంది. ఉత్తరాదికి దక్షిణాదికి నడుమ ఉండడం వల్ల, అనేక భాషలు పొరుగులు కావడం వల్ల మనకు గాఢమైన భాషా సాంస్కృతిక అభినివేశం సమకూరలేదేమో అంటారు ప్రఖ్యాత కథారచయిత వివిన మూర్తి. ఈ అవలక్షణం కేవలం భౌగోళిక విశేషమేనా? సామాజిక, సాంస్కృతిక ఉద్యమాలు, రాజకీయ పోరాటాలు ఉన్నత సమష్టి విలువలను మనలో నింపలేదేమో? పెద్ద ఎత్తున సమీకరించి విముక్తి పోరాటాలు నడిపిన ఉద్యమాలు, సామాజిక, సాంస్కృతిక జీవనంలో ఉత్తమ, విశిష్ట ప్రమా ణాల మీద దృష్టి పెట్టలేదేమో? ఇటీవలి దశాబ్దాలలో ప్రభావం వేసిన అస్తిత్వ ఉద్యమాలు మొదట శకలీకరణ చేసినా, అది అనంతరం సకలీకర ణకు దారితీయలేదేమో? శకలీకరణ అంటే అస్తిత్వాల ప్రాతిపదికనో, భావాల రీత్యానో మాత్రమే కాదు. వ్యక్తీకరణ రూపాల రీత్యా కూడా. ఆధునిక తెలుగు కవిత్వ రంగానికి ఇతర కళారూ పాలతో ఏ సంబంధమూ కనపడదు. సంగీతంతోను, నృత్యరూపా లతోను కలసి పనిచేసే కవులెవరూ ఉండరు.

## భారత ప్రస్థానం ప్రపంచానికే స్ఫూర్తిదాయకం

ప్రాణాలర్పించిన మహనీయులకు దేశం రుణపడి ఉందని, శతాబ్దాల తరబడి దేశం బానిసత్వంలో మగ్గిందని, స్వాతంత్ర్యం కోసం ఆనాడు 40 కోట్ల మంది ప్రజలు పోరాడారని, ఇప్పుడు మన దేశ జనాభా 140 కోట్లకు చేరిందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పేర్కొన్నారు. 140 కోట్ల మంది ప్రజల కలలను సాకారం చేయాలని, లక్ష్యాన్ని నిర్దేశించుకుని ముందుకు సాగాలని అన్నారు. కొన్నేళ్లుగా విపత్తులు దేశాన్ని ఇబ్బందిపెట్టాయని.. ఈ సందర్భంగా విపత్తు బాధిత కుటుంబాలకు మోదీ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. 2047 నాటికి వికసిత భారత్ మనందరి లక్ష్యమని, భారత్‌ను ప్రపంచ నైపుణ్యాల రాజధానిగా మార్చాలని, తయారీ రంగంలో గ్లోబల్ హబ్‌గా భారత్‌ను మార్చాలని ప్రధాని అన్నారు.

**ఆ స్థాయికి భారత్ ఎదగాలి.. మోదీ**

ప్రపంచానికే అన్నం పెట్టే స్థాయికి భారత దేశం ఎదగాలని, దేశాభివృద్ధికి పాలనా సంస్కరణలు అవసరమని, అలాగే న్యాయ వ్యవస్థలో సంస్కరణలు అవసరమని ప్రధాని మోదీ ఆకాంక్షించారు. అంతరిక్షంలో భారత్ స్పేస్ స్టేషన్ త్వరలో సాకారం కావాలన్నారు.

మనం అనుకుంటే 2047 నాటికి భారత్ అభివృద్ధి చెందిన దేశంగా మారుతుందని, 'వికసిత్ భారత్ 2047' నినాదం.. 140 కోట్ల మంది ప్రజల కలల తీర్మానమని అన్నారు.

## ప్రధాని మోదీ నాయకత్వంలో భారత్ బలోపేతం

తెలిపారు. ఈ సందర్భంగా వెంకయ్య నాయుడు మాట్లాడుతూ... దేశ ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో శక్తివంతమైన భారత దేశంగా ముందుకెళ్లడం ఎంతో గర్వకారణంగా ఉందని వెంకయ్య నాయుడు వెల్లడించారు. స్వరాజ్యం కావాలి పరాయి పాలన పోవాలని చాలా మంది మహనీయుల త్యాగమూర్తుల త్యాగఫలమే ఈ స్వాతంత్ర దినోత్సవమని కొనియాడారు. భారతదేశం గర్వపడేలా మువ్వన్నెల త్రివర్ణ పతాకం రూపకర్త తెలుగు వారు పింగళి వెంకయ్య కావడం చాలా గర్వకారణమని గుర్తు చేసుకున్నారు. దేశంలో 18 శాతం మంది ఇంకా ఆకలితో ఆలమటిస్తున్నారని చెప్పారు. మనం బతుకుతూ మన పక్కవారిని బతికించేలా సమాజం మారాలని వెంకయ్య నాయుడు సూచించారు. ప్రకృతితో మమేకమై జీవించాలని.. రాబోయే తరాలకు ప్రకృతి విలువను తెలియజేసేలా ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు బాధ్యత తీసుకోవాలని అన్నారు. పిల్లలను సెల్‌ఫోన్‌కి దూరంగా ప్రకృతికి దగ్గరగా ఉంచి వారి జీవన విధానాన్ని తెలియజేయాలని చెప్పారు. పిల్లలకు చదువుతోపాటు సమాజంలో విలువల, పెద్దలపట్ల గౌరవం, ఆధ్యాత్మికం వైపు వెళ్లేలా చూడాలని వెంకయ్య నాయుడు పేర్కొన్నారు.

## రుణమాఫీ కాలేదనే రాహుల్ రాలేదు

రుణమాఫీ పేరుతో రైతులను మభ్యపెడుతోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీరామారావు ఆరోపించారు. రుణమాఫీ సంపూర్ణంగా చేయనందుకే కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాష్ట్రానికి రాలేదని విమర్శించారు. గురువారం ఆయన తెలంగాణ భవన్‌లో మాట్లాడుతూ.. పార్టీ ఫిరాయిం పులపై హైకోర్టు నుంచి ఎప్పుడైనా తీర్పు రావొచ్చని తెలిపారు. మైసూర్ బజ్జీలో మైసూర్ ఉండదనేది ఎంత వాస్తవమో, జాబ్ క్యాలెండర్లో జాబ్స్ ఉంటాయనేది అంతే నిజమని సెటైర్లు వేశారు. ఆగస్టు 15లోపు రూ.2 లక్షల రుణమాఫీ చేస్తానని సీఎం రేవంత్ అబద్ధం చెప్పారని మండిపడ్డారు. స్టేషన్ ఘనపూర్‌కి త్వరలోనే ఉప ఎన్నిక వస్తుందని.. అక్కడి నుంచి బీఆర్ఎస్ నేత రాజయ్య గెలుపు ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. . స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో కడియం కావ్య, శ్రీహరిని ప్రజలు త్వరలోనే నిలదీస్తారని హెచ్చరించారు. "ఎమ్మెల్యేలు దానం నాగేందర్, కడియం శ్రీహరి, తెల్లం వెంకటరావుపై హైకోర్టుకు వెళ్లాం. మిగతా వారిపై కూడా సుప్రీంకోర్టుకు వెళతాం. అసెంబ్లీ ఎన్నికల్లో 14 స్థానాల్లో స్వల్ప తేడాతో ఓడిపోయాం. నేతలు, కార్యకర్తలు బాధపడాల్సిన పనిలేదు, భయపడాల్సిన అవసరం లేదు. కాంగ్రెస్ అడ్డగోలు హామీలను ప్రజలు నమ్మి మోసపోయారు. సీఎం రేవంత్ రెడ్డి 8 నెలల పాలనలో రాష్ట్రంలో కరెంట్ మాయమైంది. కేసీఆర్ పాలనలో కరెంట్ పోతే వార్త, రేవంత్ పాలనలో కరెంట్ ఉంటే వార్త. ఊసరవెల్లులు పాలన చేస్తే తొండలు, బల్లుల వల్ల కూడా కరెంట్ పోతుంది. నోటిఫికేషన్ ఇవ్వకుండానే 30వేల ఉద్యోగాలు ఎలా ఇచ్చారు. కాంగ్రెస్ నిజస్వరూపం తెలంగాణ యువతకు ఇప్పుడిప్పుడే అర్థం అవుతోంది. జాబ్ క్యాలెండర్ పేరుతో జాబ్‌లెస్ క్యాలెండర్ విడుదల చేశారు. రేవంత్ ప్రభుత్వం రైతు బంధు ఎగ్గొట్టి రుణమాఫీ అని బిల్డప్ ఇస్తోంది. ఆగస్టు 15 వచ్చినా రెండు లక్షల రుణమాఫీ కాలేదు. అందుకే రాహుల్ గాంధీ రమ్మన్నా రావడం లేదు. రేవంత్ రెడ్డి తులం బంగారం కాదు తులం ఇనుము కూడా ఇవ్వరు. ఆసరా రూ.4 వేలు పెంచుతాం అని మాట తప్పారు. బీఆర్ఎస్‌ది కుటుంబ పాలన అని విమర్శలు చేశారు. ప్రస్తుతం ఎక్కడ చూసినా రేవంత్ రేవంత్ సోదరులే కనిపిస్తున్నారు. ఇది కుటుంబ పాలన కాదా? కాంగ్రెస్ ఇచ్చిన 420 హామీలు నెరవేర్చాలి. లేదంటే ప్రజల్లోనే వారి వైఫల్యాలను ఎండగడతాం. రేవంత్ రెడ్డి బావమరిది సృజన్ రెడ్డి కంపెనీకి రూ. వెయ్యి కోట్ల టెండర్ ఇచ్చారు. రాష్ట్రం దివాళా తీసిందని రేవంత్ మాట్లాడుతున్నారు. ఇలా అబద్ధాలు చెబితే ఎవరైనా నమ్ముతారా? 2019లోనే మా సర్కార్‌తో కాగ్నిజెంట్ ఒప్పందం చేసుకుంది. కాగ్నిజెంట్‌ను కాంగ్రెస్ తీసుకొచ్చినట్లుగా కవరింగ్ ఇస్తున్నారు. మాయ మాటలు, స్టంట్లతో ప్రభుత్వం ఎక్కువ రోజులు నడపలేరు" అని కేటీఆర్ పేర్కొన్నారు.

## బ్రేక్ డ్యాన్స్ చేసుకోండనే ధైర్యం ఎలా వచ్చింది కేటీఆర్..?

హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డ్యాన్సులు, రికార్డింగ్ డ్యాన్సులు వేసుకోవచ్చని మాజీ మంత్రి కేటీఆర్ చేసిన అభ్యంతర వ్యాఖ్యలపై తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతు న్నాయి. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత ఆర్టీసీ బస్సుల్లో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యాన్ని కల్పించిన సంగతి తెలిసిందే. ఈ అవకా శంపై రాష్ట్రంలోని మహిళలు హర్షం వ్యక్తం చేస్తుండగా.. కేటీఆర్ మాత్రం తీవ్ర అభ్యంతర వ్యాఖ్యలు చేయడంతో యావత్ మహిళా లోకం ఒక్కసారిగా భగ్గుమన్నది. కేటీఆర్ వ్యాఖ్యలపై తాజాగా.. మంత్రి సీతక్క వీడియోను రిలీజ్ చేశారు. మాజీ మంత్రి వ్యాఖ్యలను సీతక్క తీవ్రంగా తప్పుబట్టారు.

ఇదేనా సంస్కారం..?

'ఆర్టీసీ బస్సుల్లో మహిళలు బ్రేక్ డాన్స్‌లు, రికార్డింగ్ డాన్స్‌లు చేసుకోవచ్చని కేటీఆర్ అత్యంత జుగుప్సాక రంగా మాట్లాడారు. మీ తండ్రి కేసీఆర్‌గారు మీకు నేర్పిన గౌరవం సంస్కారం ఇదేనా కేటీఆర్?. మీ ఆడపడుచులు అంతా బ్రేక్ డాన్స్‌లు చేస్తున్నారా?. ఆడవాళ్ళంటే మీకు గౌరవం లేదు. మహిళల పట్ల కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు తీవ్ర అభ్యంతరకరం. భేషరతుగా కేటీఆర్ తెలంగాణ మహిళా లోకానికి క్షమాపణ చెప్పాలి. ఆడవాళ్ళను కించపరిచే విధంగా బ్రేక్ డాన్సులు చేసుకోండి అనడం మీ బుర్రలో ఉన్న బురదకు నిదర్శనం. గత పది సంవత్సరాలు హైదరా బాద్‌లో క్లబ్బులు, పబ్బులు, బ్రేక్ డాన్సులు ఎంకరేజ్ చేసిన చరిత్ర మీది. మహిళలు ఆర్థికంగా ఎదగాలని మహిళల కోసం సంక్షేమ పథకాలను అమలు పరుస్తున్నాము. అందులో భాగంగా పేద మహిళలకు రవాణా భారాన్ని తగ్గించేందుకు ఉచిత బస్సు ప్రయాణాన్ని అమలు చేస్తున్నాం. శ్రమ జీవులు, శ్రామిక మహిళలు ప్రయాణ సమయంలో సమయం వృధా చేయకుండా ఏదో పని చేసుకుంటే తప్పేంటి?' అని కేటీఆర్‌పై సీతక్క ప్రశ్నల వర్షం కురిపించారు.

## వారి జోలికి ఎవరొచ్చినా ఊరుకోం

శాంతి భద్రతలు లేకపోతే రాష్ట్రంలో పెట్టుబడి పెట్టడానికి ఎవరూ ముందుకు రారన్నారు. అందుకే శాంతి భద్రతలను సమర్థవంతంగా నిర్వహించడాన్ని ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకుంటుందని తెలిపారు. రాష్ట్రంలో ఆడపిల్లలు, సగటు ప్రజల జోలికి ఎవరు వచ్చినా ఊరుకునేది లేదన్నారు. ఇదే విషయం కలెక్టర్, ఎస్పీల సదస్సులోనూ స్పష్టం చేశామన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో రాష్ట్ర ఆర్థిక పరిస్థితి పూర్తిగా చిన్నా భిన్నం అయిపోయిందని విమర్శించారు. జల జీవన్ మిషన్ ప్రాజెక్టులకు పైపులు వేసి మంచి నీటి వసతి ఏర్పాటు చేయలేదన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అత్యంత దారుణంగా ఉంటే గత ప్రభు త్వం ఋషికొండ ప్యాలెస్ లాంటి విలాస భవనాలను నిర్మించిందని ఆగ్రహం వ్యక్తం చేశారు. రాష్ట్రంలో యువతకు ఉపాధి అవకాశాలు కల్పించడం మాటల్లో కాదు చేతల్లో చేసి చూపిస్తామని డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ స్పష్టం చేశారు.

## హరీష్.. చీము, నెత్తురు ఉంటే రాజీనామా చెయ్!

ఖమ్మం/హైదరాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** తెలంగాణ మాజీ మంత్రి తన్నీరు హరీష్ రావుకు మరోసారి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సవాల్ విసిరారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ఇచ్చిన మాట ప్రకారం రుణమాఫీ చేశామని.. చీము, నెత్తురు ఉంటే హరీష్ రాజీనామా ఖమ్మం జిల్లా వైరా బహిరంగసభలో ఛాలెంజ్ చేశారు. రాజీనామా చేస్తే సరే.. లేకుంటే ముక్కు నేలకు రాసి క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. అంతేకాదు.. 'హరీష్‌రావు రాజీనామా చెయ్యి.. మళ్లీ ఎలా గెలుస్తావో చూస్తా. సిద్దిపేటలో హరీష్‌ను ఓడించే బాధ్యత నాది. బీఆర్ఎస్ పార్టీ బతుకు బస్టాండ్ అయ్యింది. బీఆర్ఎస్‌ను బంగాళాఖాతంలో కలుపుతాం' అని ఈ సభావేదికగా రేవంత్ మరో ఛాలెంజ్ చేశారు.

మూడో విడత రుణమాఫీ

తెలంగాణలో మూడో విడత రుణమాఫీ నిధులు విడుదల అయ్యాయి. మే-06, 2022న రైతు డిక్లరేషన్‌లో చెప్పిన విధంగా రుణమాఫీ చేసినట్లు రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. అధికారంలోకి వచ్చిన 8 నెలల్లోపే రూ.2లక్షల రుణమాఫీ చేస్తున్నామని గర్వంగా చెబుతున్నానన్నారు. మూడో విడతలో రూ.2 లక్షల వరకు రైతు రుణాలు మాఫీ చేస్తున్నట్లు ప్రకటించారు. కాగా.. ఈ మూడో విడతలో 14.4 లక్షల మంది రైతులకు రుణమాఫీ కానుంది. శుక్రవారం నాడు రైతుల ఖాతాల్లో రుణమాఫీ నగదు జమ కానుంది.

## మాది ప్రజలు మెచ్చే పాలన

లేదు. 8 నెలలకే ఉపఎన్నికలు వస్తాయని ఎందుకు ప్రచారం చేస్తున్నారు. ఉప ఎన్నికల పిచ్చిఏంటి? కేటీఆర్‌కు ఎన్నికలు అంటే అంత ఇష్టమా. లోక్ సభ ఎన్నికల్లో బీఆర్ఎస్‌కు సున్నా సీట్లు ఇచ్చిన విషయం మర్చిపో యారా. కేసీఆర్ సొంత గడ్డ మెదక్‌లోనే బీఆర్ఎస్ ఓడిపోయింది. ట్రబుల్ షూటర్ అని బీఆర్ఎస్ నేతలు పిలుచుకునే హరీశ్‌రావుకు ఏమైంది. మెదక్ లో బీఆర్ఎస్‌కు మూడో స్థానం వచ్చిందన్న విషయాన్ని కేటీఆర్ మర్చిపో యారా. అధికారంలో ఉన్న పార్టీలోకి ఇతర పార్టీల ఎమ్మెల్యేలు, నేతలు చేరడం సాధారణమే. తమ నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసుకోవాలని ఎవరైనా అనుకుంటారు. చేరికల సంప్రదాయం మొదలుపెట్టిందే కేసీఆర్. పదేళ్ళలో కేసీఆర్ ఏనాడూ ప్రజా పాలన అందించలేదు. ఆయన అధికారం లో ఉంటే ప్రజా భవన్, ఫాంహౌస్, ప్రతిపక్షంలో ఉంటే ఉప ఎన్నికలు. ఇదే బీఆర్ఎస్ వైఖరి. కాంగ్రెస్ ప్రతిపక్షంలో ఉంటే ప్రజా సమస్యలపై పోరాడుతుంది. అధికారంలో ఉంటే ప్రజా పరిపాలన అందిస్తుంది. బీఆర్ ఎస్ నేతలు ఉప ఎన్నికల జపాన్ని వీడాలి. ప్రజా సమస్యలపై సూచనలిస్తే స్వాగతిస్తాం. గోబల్స్ ప్రచారాన్ని ఆపండి. రూ. 2 లక్షల రుణమాఫీ బీఆర్ఎస్ నేతల కళ్ళ ముందే చేశాం. కనపడడం లేదా. కళ్ళకు గంతలు కట్టుకున్నారా, లేక రైతుల సంతోషాన్ని ఓర్వలేకపోతున్నారా? బీఆర్ఎస్ గల్లీ పార్టీ మాది ఢిల్లీ పార్టీ. తెలంగాణ ప్రజలు సోనియా, రాహుల్‌గాంధీలకు ఓటేశారు. కేటీఆర్ ఈ విషయాన్ని గుర్తు పెట్టుకోవాలి. గల్లీ పార్టీ లీడర్ గల్లీలో ఉన్నారు. మా ఢిల్లీ పార్టీ లీడర్ ఢిల్లీలో ఉన్నారు. ప్రభుత్వం చేస్తున్న ప్రతీ పనిని మా అగ్రనేతకు చెబుతాం" అని జగ్గారెడ్డి పేర్కొన్నారు.

## పది వేల కోట్లు ఖర్చయినా మాట నిలబెట్టుకుంటాం..

సందర్భంగా వైరాలో ఏర్పాటు చేసిన మూడో విడత రైతు రుణమాఫీ భారీ బహిరంగ సభలో మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొన్నారు. రాజీవ్ కెనాల్ ద్వారా వైరా ప్రాజెక్టుకి గోదావరి జలాలు అందించడం కోసం సీతారామ ప్రాజెక్టు మూడు పంపు హౌస్‌లను ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇవాళ (గురువారం) ప్రారంభించినట్లు మంత్రి తుమ్మల తెలిపారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన కేవలం మూడు, నాలుగు నెలల్లోనే రూ.600 కోట్లతో సీతారామ ప్రాజెక్టు స్ట్రక్చర్స్ ఏర్పాటు చేసి నీళ్లు విడుదల చేసినట్లు ఆయన చెప్పుకొచ్చారు. ఈ సందర్భంగా వైరా నియోజకవర్గంలో రాజీవ్ కెనాల కోసం భూములు ఇచ్చిన రైతన్నలకు చేతులెత్తి నమస్కరించారు. భూములు ఇచ్చిన ప్రతి అన్నదాతకూ న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు. దేవుడు దయవల్ల కృష్ణా, గోదావరి జలాలు ఖమ్మం జిల్లాకు వచ్చాయంటూ మంత్రి ఆనందం వ్యక్తం చేశారు. జిల్లాలో నాగార్జున సాగర్ ఆయకట్టు కింద పంటలకు సాగునీరు అందించే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ముందుకు వెళ్తున్నట్లు మంత్రి తుమ్మల చెప్పారు. సీతారామ ప్రాజెక్టు మిగులు పనులకు రూ.10వేల కోట్లు ఖర్చయినా ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చే నాలుగేళ్లల్లో పూర్తి చేస్తుందని మంత్రి హామీ ఇచ్చారు. పాలేరు రిజర్వాయర్‌కు గోదావరి జలాలు తరలించడమే రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని, జిల్లా రైతుల కోరికని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వెల్లడించారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU

# బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ని కలిసిన మందకృష్ణ మాదిగ



దేవరుప్పుల, **తెలంగాణ ముచ్చట్లు :** ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు అనంతరం ఢిల్లీ నుండి హైదరాబాద్ కి వచ్చిన ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ గురువారం జనగామ జిల్లా బిఆర్ఎస్ నాయకులు బబ్బూరి శ్రీకాంత్ గౌడ్‌ను హైదరాబాద్ లోని మల్లాపూర్ లో గల తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ గౌడ్‌ను ఆప్యాయంగా ఆలింగనం చేసుకుని, శాలువతో సత్కరించారు. అనంతరం శ్రీకాంత్ గౌడ్ మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ కోసం ఎమ్మార్పీఎస్‌ను స్థాపించి పట్టువదలకుండా తాను చేసిన ఉద్యమం వలన వర్గీకరణకు సుప్రీంకోర్టు తీర్పు అనుకూలంగా జడ్జిమెంట్ రావటం ముమ్మాటికి మంద కృష్ణ మాదిగ కృషి అని అన్నారు, 30 సంవత్సరాలుగా మంద కృష్ణ చేసిన ఉద్యమాలకు పలితం దక్కిందన్నారు. తెలంగాణ రాష్ట్రం కొత్తగా ఏర్పాడిన సమయంలో బిఆర్ఎస్ కేసీఆర్ ప్రభుత్వం కూడా తీర్మానం చేసి కేంద్రానికి పంపిన విషయాన్ని కూడా తనకు గుర్తు చేసినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో గూడూరు మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# నూతన మండల పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించిన పల్ల సుందర్ రాంరెడ్డి



దేవరుప్పుల, **తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయాన్ని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు పల్ల సుందర్ రాంరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలను మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో అన్ని విధాలుగా అండగా ఉంటామని పార్టీ కార్యాలయాన్ని కార్యకర్తలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ పార్టీ ముఖ్య నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు పాల్గొన్నారు.

పార్టీ కార్యాలయంలో స్వతంత్ర దినోత్సవ వేడుకలు

పతాకావిష్కరణ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్


78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని గురువారం దేవరుప్పుల మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ నూతన కార్యాలయంలో పార్టీ శ్రేణులతో కలసి జాతీయ జెండా ఆవిష్కరణ చేసిన మండల పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్ అనంతరం స్వీట్లు పంపిణీ చేసి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ స్వాతంత్ర సాధన కోసం అలుపెరుగని పోరాటం చేసిన మహనీయుల త్యాగాలను స్మరించుకుంటూ వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు పునరాంకితం కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ పార్టీ మండల ముఖ్య నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.


# దేవరుప్పుల మండల వ్యాప్తంగా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




**తెలంగాణ ముచ్చట్లు :** దేవరుప్పుల దేవరుప్పుల మండల వ్యాప్తంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు గురువారం ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలో కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ హుస్సేన్ ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీనారాయణ స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో ఎస్సై సుజన్ కుమార్ కాంగ్రెస్ పార్టీ మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షుడు నల్ల శ్రీరామ్ బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయంలో మండల పార్టీ అధ్యక్షులు తీగల దయాకర్ గౌడ్ భాజాపా మండల పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు కాసాని సత్తయ్యలు జాతీయ జెండా పాతకావిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆయా శాఖల అధికారులు పార్టీల ముఖ్య నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# వన్యప్రాణుల చిత్రవిభాగంలో సంపత్‌కు పురస్కారం





ఖమ్మం బ్యూరో చీఫ్, **తెలంగాణ ముచ్చట్లు :** ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఆధ్వర్యంలో పలు విభాగాల్లో ఫోటోగ్రఫీ పోటీలను నిర్వహించారు. ఖమ్మానికి చెందిన ప్రముఖ ఫోటోగ్రాఫర్ చావా సంపత్ కుమార్ తీసిన చిత్రాలకు నేచర్ వైల్డ్ లైఫ్ విభాగంలో అత్యుత్తమ ప్రతిభా పురస్కారం లభించింది. ఈ ఫోటోగ్రఫీ పోటీల్లో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాలకు చెందిన పలువురు ఫోటోగ్రాఫర్లు పాల్గొన్నారు. ఫోటోగ్రఫీ పోటీలకు సంబంధించి ఆచార్య నాగార్జున యూనివర్సిటీ ఉపకులపతి కె. గంగాధర్ రావు విజేతలను గురువారం ప్రకటించారు. ఈనెల 19వ తేదీ ప్రపంచ ఫోటోగ్రఫీ దినోత్సవం సందర్భంగా యూనివర్సిటీలో జరిగే కార్యక్రమంలో సంపత్ ఈ పురస్కారాన్ని అందుకొన్నారు. ఈ సందర్భంగా సంపత్‌ను పలువురు అభినందించారు.

# ఘనపూర్ గడ్డపై రెపరెపలాడిన జాతీయ జెండా

## - ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండే ఈ రోజు
## - బానిస సంకెళ్లను తెంచుకున్న స్వేచ్ఛగా దేశ జెండా రెపరెపలాడిన రోజు
## - జాతీయ జెండా ఎగురవేసిన కడియం







స్టేషన్ ఘనపూర్, **తెలంగాణ ముచ్చట్లు :** 78వ స్వాత్రంత్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్టేషన్ ఘనపూర్ మండల కేంద్రంలోని ఎమ్మెల్యే కార్యాలయంలో మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి జాతీయ జెండాను ఆవిష్కరించారు. అనంతరం గాంధీజీ, అంబేద్కర్ చిత్రపటాలకు నివాళులు అర్పించారు. ఈ స్వాతంత్ర దినోత్సవాన్ని ఉద్దేశించి ఎమ్మెల్యే కడియం శ్రీహరి మాట్లాడుతూ ప్రతి భారతీయుడి హృదయం గర్వంతో నిండే రోజు.. బానిస సంకెళ్లను తెంచుకున్న రోజు.. మనందరికీ స్వేచ్ఛా వాయువులు పంచిన రోజు ఈ రోజు అని మాజీ ఉప ముఖ్యమంత్రి స్టేషన్ ఘనపూర్ శాసనసభ్యులు కడియం శ్రీహరి అన్నారు. ప్రజలందరికీ 78వ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. 1947 ఆగస్టు 15న పరాయి పాలన నుండి భారతదేశం విముక్తి పొందిందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి అన్నారు. ఈ 77సంవత్సరాల్లో భారతదేశం అద్భుతమైన ప్రగతిని సాధించిందని, శాస్త్ర సాంకేతిక రంగాల్లో భారతదేశం ప్రపంచానికి తలమానికంగా నిలిచిందని తెలిపారు. డా.బీ ఆర్ అంబెద్కర్ కల్పించిన హక్కులు అన్ని ప్రాంతాలకు, కులాలకు, మతాలకు అన్ని వర్గాలకు అందాల్సిన అవసరం ఉందన్నారు. 78 సంవత్సరాల తర్వాత కూడా ఆర్థిక, సామాజిక, రాజకీయ, అసమానతల వల్ల దేశంలో సమానత్వం సాధించలేకపోతున్నామని అన్నారు. దేశంలో ఇంకా పేదరికం ఉందని, కేంద్ర ప్రభుత్వం విద్యా వైద్యరంగం పైన చిన్నచూపు చూస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా అందరికీ నాణ్యమైన విద్య అందించే విధంగా మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా ఫ్రీ ఎడ్యుకేషన్ ఫ్రీ హెల్త్ ఫర్ ఆల్ అనే నినాదాన్ని తీసుకురావాల్సిన అవసరం ఉందని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. కేంద్ర ప్రభుత్వం భేటీ బచావో భేటీ పడావో అంటూ పెద్ద పెద్ద నినాదాలు చేస్తుందని, కానీ దేశంలో భేటీకి రక్షణ లేదని, చదవడానికి సరైన స్కూల్స్ లేవని అన్నారు. ఆ నినాదంలో ఏమాత్రం నిజాయితీ లేదని కేంద్ర ప్రభుత్వ విధానాలపై ధ్వజమెత్తారు. సుప్రీంకోర్టు ఒక చారిత్రాత్మకమైన తీర్పు ఇచ్చిందని, డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, అందించిన రాజ్యాంగా ఫలాలు, జనాభా ప్రతిపాదన సమపాల్లలో అందరికీ చెందాలని చెప్పి షెడ్యూల్ కులాలకు అనుకూలంగా తీర్పు ఇచ్చిందని, ఇది మనందరం స్వాగతించాల్సిన విషయం అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో పొందుపరిచిన రిజర్వేషన్లు నిజమైన పేదవాడికి, అట్టడుగునా ఉన్నవారికి చెందినప్పుడే నేను సంతృప్తి చెందుతానని అప్పుడే అన్నారని, అందుకు అనుగుణంగా తీర్పు వెలువడిందని తెలియజేశారు. మన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు అండగా ఉండి, రైతులను అప్పుల ఊబి నుండి పైకి తీసుకురావాలని వ్యవసాయన్ని పండుగ చేసిందని స్పష్టం చేశారు. అందులో భాగంగానే 31 వేల 500 కోట్ల రైతు రుణాలను మాఫీ చేస్తుందని తెలిపారు. ఇప్పటికే రెండు విడుతలుగా రుణమాఫీ జరిగిందని, నేడు మూడో విడుత రైతు రుణమాఫీ జరగబోతోందని పేర్కొన్నారు. స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలో అర్హులైన రైతులకు ఏదైనా కారణం వల్ల రుణమాఫీ జరగకపోతే ఆందోళన చెందవద్దని వారందరికీ రుణమాఫీ వర్తింపజేసే బాధ్యత నేను తీసుకుంటానని ఎమ్మెల్యే కడియం శ్రీహరి స్పష్టం చేశారు. అందరూ కలిసి సమన్వయంతో పనిచేసి ఘనపూర్ నియోజకవర్గాన్ని ఒక ఆదర్శ వంతమైన నియోజకవర్గంగా తీర్చిదిద్దుకుందామని అన్నారు. అవినీతి అక్రమాలకు దూరంగా ఉండి అభివృద్ధే ధ్యేయంగా సంక్షేమ ఫలాలను ప్రజలకు అందే విధంగా కృషి చేద్దామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు..

# స్మార్ట్ కిడ్జ్‌లో మువ్వన్నెల రెపరెపలు




ఖమ్మం బ్యూరో చీఫ్, **తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక స్మార్ట్ కిడ్జ్ పాఠశాలలో గురువారం 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఆనందోత్సవాలతో జరిగాయి. తొలుత పాఠశాల కరస్పాండెంట్ చింతనిప్పు కృష్ణచైతన్య మువ్వన్నెల జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు స్వాతంత్ర సమరయోధుల జీవిత చరిత్రలను స్ఫూర్తిగా తీసుకోవాలని కోరారు. పంద్రాగస్టు వేడుకల సందర్భంగా విద్యార్థులకు నిర్వహించిన వ్యాసరచన, క్విజ్ పోటీలలో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందజేశారు. విద్యార్థులు ప్రదర్శించిన పరేడ్, నృత్యాలు అందరిని ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ చింతనిప్పు సుకన్య, పాఠశాల ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
శుక్రవారం 16 -08- 2024


# స్కూల్లో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుక









స్టేషన్ ఘనపూర్, తెలంగాణ ముచ్చట్లు : జనగామ జిల్లా స్టేషన్ ఘనాపూర్ మండల కేంద్రంలోని కొలంబో (సీబీఎస్సీఈ) స్కూల్ నందు 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి స్కూల్ ప్రిన్సిపల్ ఫాదర్ తామస్ కిరణ్ విద్యార్థిని విద్యార్థులకు పేరెంట్స్ కి స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గం నందు డిగ్రీ మరియు పీజీలకు హనుమకొండ పట్టణం వెళ్లాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని గ్రహించిన కదలిక సంస్థ ఆనాడు విద్య జ్యోతి డిగ్రీ అండ్ పీజీ కళాశాలను ఏర్పాటు చేసి అతి తక్కువ ఫీజులతో సంస్థ నష్టాలు వచ్చినప్పటికీ సేవే ధ్యేయంగా 30 సంవత్సరాల నుండి విద్యను అందించమన్నారు. తర్వాతి రోజులకనుగుణంగా వచ్చిన మార్పుల వల్ల సీబీఎస్ ఈ స్కూల్ ఏర్పాటు చేయాలని స్టేషన్ ఘనాపూర్ ప్రజలకు సీబీఎస్ ఈ స్కూల్ ని ఈ సంవత్సరం ఏర్పాటు చేశామని అన్నారు. ప్రస్తుతానికి మూడవ తరగతి వరకు విద్యను అందిస్తున్నామన్నారు. వచ్చే సంవత్సరం నుండి 5వ తరగతి నుండి ప్రతి సంవత్సరం ఒక క్లాస్ పెంచుకుంటూ టెన్త్ క్లాస్ వరకు విద్యను అందించబోతున్నామన్నారు, అతి తక్కువ ఫీజుతో నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఫాదర్ అనిల్ (ప్రొఫెసర్ ఆఫ్ ఫిలాసఫీ విశ్వ జ్యోతి కళాశాల కరుణాపురం), విద్యార్థులు తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# మారిన కడియం శ్రీహరి లాగా ఉండు

- మాజీ ఎమ్మెల్యే డా.రాజయ్య
- గడిచిన 8 నెలలు కాంగ్రెస్ పార్టీ చేసిందేమీ లేదు
- పాత కడియం శ్రీహరి లాగా కాకుండా మారిన కడియం శ్రీహరి లాగా ఉండు
- నీ గెలుపు కోసం ప్రతి ఒక్కరూ కష్ట పడ్డారు, అక్రమ అరెస్టులు,ప్రతీకార చర్యలు మానుకో

తెలంగాణ ముచ్చట్లు : స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ కేంద్రంలో బస్టాండ్, అంబేద్కర్ సెంటర్ వద్ద అంబేద్కర్ కమిటీ అధ్యక్షులు మారపాక రవి ఆధ్వర్యంలో నిర్వహించిన 78వ స్వాతంత్ర్య వేడుకలలో ముఖ్య అతిథిగా తెలంగాణ రాష్ట్ర తొలి ఉప ముఖ్యమంత్రి వర్యులు, స్టేషన్ ఘనపూర్ మాజీ ఎమ్మెల్యే డాక్టర్ తాటికొండ రాజయ్య పాల్గొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సంధర్భంగా డా.రాజయ్య గారు మాట్లాడుతూ గడిచిన 10 సంవత్సరాలు కేసిఆర్ ప్రభుత్వంలో తెలంగాణ రాష్ట్రము భారత దేశంలోనే నెంబర్ 1గా అన్ని రంగాల్లో అభివృద్ధి చెందింది.కానీ గడచిన 8 నెలలుగా కాంగ్రెస్ ప్రభుత్వం చేసిందేమీ లేదు. రైతు రుణమాఫీ పథకంతో రైతుల పరిస్థితి అస్తవ్యస్తంగా మారిపోయింది, కల్యాణ లక్ష్మి పథకం కింద తులం బంగారం విషయం పక్కనపెడితే ,కల్యాణ లక్ష్మి చెక్కులు ఇచ్చే పరిస్థితి కూడా లేకుండా పోయింది.రైతు భరోసా అనే మాటే లేదు... మన స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ పరిస్థితి మరి ధారుణంగా అయిపోయింది, బీఆర్ఎస్ పార్టీ నుండి గెలిచి కాంగ్రెస్ పార్టీలో చేరిన కడియం శ్రీహరి వైఖరి రోజురోజుకు పాత కడియం శ్రీహరి గారి లాగా మారిపోతుంది. 1994లో ఎలా అయితే అక్రమ అరెస్టులకు పాల్పడ్డాడో, ఇప్పుడు కూడా అదే విధంగా అక్రమ అరెస్టులకు మళ్లీ తెర తీస్తున్నారు... కడియం శ్రీహరి గారు ఇప్పటికైనా మీ వైఖరి మార్చుకోండి, పాత కడియం శ్రీహరి లాగా కాకుండా మారిన కడియం శ్రీహరి లాగా ఉండండి.. ఎందుకంటే మీకోసం అన్ని పార్టీల వారు కష్టపడ్డారు.. బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు గెలుపు కోసం ఎంతగానో కష్టపడ్డారు, ప్రస్తుతం కాంగ్రెస్ పార్టీలో ఉన్నవారు కూడా మీతో కలిసి పని చేస్తున్నారు.. కాబట్టి మీరు నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరిని సమానంగా చూస్తూ అభివృద్ధి పైన దృష్టి పెట్టండి, అంతేకానీ అక్రమ అరెస్టులు, కక్ష సాధింపు చర్య చర్యలకు పాల్పడకుండా ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధి పైన దృష్టి పెట్టండి.... స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని 7 రిజర్వాయర్లు ప్రస్తుతం ఎండిపోయే పరిస్థితిలో ఉన్నాయి, ప్రతి సంవత్సరం మే, జూన్ నెలలో రిజర్వాయర్ లు నిండి జూలై నెలలో కాలువలకు వదిలే పరిస్థితి ఉండేది



కానీ ఇప్పుడు అటువంటి పరిస్థితి లేదు, దాని వలన రైతుల తీవ్రంగా నష్టపోతున్నారు. కాబట్టి కడియం శ్రీహరి ఇప్పటికైనా నియోజకవర్గ అభివృద్ధిపై దృష్టి పెట్టి నియోజకవర్గ ప్రజలకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా చూడండి. మరి ముఖ్యంగా బీఆర్ఎస్ పార్టీ కార్యకర్తలారా మీరు ఎవరికీ భయపడవలసిన అవసరం లేదు, మీకు నేను అండగా, మీ కుటుంబ సభ్యుడిగా ఎప్పుడూ మీకు తోడుంటాను.. మరొక్క సారి స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గ ప్రజలందరికీ 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్టేషన్ ఘనపూర్ నియోజకవర్గంలోని ముఖ్య నాయకులు, పార్టీ ప్రతినిధులు మాజీ ప్రజాప్రతినిధులు, పార్టీ శ్రేణులు, యువకులు తదితరులు పాల్గొన్నారు.

# స్వతంత్ర ఫలాలు పేదలకు అందాలి


- పెరుగుతున్న మతోన్మాదం దేశానికి ప్రమాదం
- సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్
- పార్టీ కార్యాలయంలో పతాకావిష్కరణ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : 78 ఏళ్ల స్వతంత్ర భారతంలో అట్టడుగు వర్గాలకు స్వతంత్ర ఫలాలు అందలేదని సిపిఐ జిల్లా కార్యదర్శి పోటు ప్రసాద్ తెలిపారు. అట్టడుగు వర్గాల అభ్యున్నతే లక్ష్యంగా పాలన సాగాలని దురదృష్టవశాత్తు అటువంటి పరిస్థితులు దేశంలో లేవని ఆయన తెలిపారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని స్థానిక గిరిప్రసాద్ భవన్లో జాతీయ పతాకాన్ని గురువారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రసాద్ మాట్లాడుతూ అట్టడుగు వర్గాల ప్రజలు మరింత పేదరికంలో కూరుకుపోతున్నారని దేశ సంపద పొగుపడుతుందని ఆయన తెలిపారు. ఆర్థిక అంతరాలు దేశానికి అత్యంత ప్రమాదకరమని పాలకులు దీనిని గుర్తించడం లేదన్నారు. మతోన్మాదం పెరుగుతుందని ఉన్మాద చర్యలు ప్రజల మధ్య ఒక్యతను దెబ్బతీస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు జమ్ముల జితేందర్ రెడ్డి, ఎస్ కె జానిమియా, జిల్లా కార్యవర్గ సభ్యులు లింగు నర్సింహారావు, సీతామహాలక్ష్మి, శివరామకృష్ణ, మేకల శ్రీనివాసరావు, ఏఐవైఎస్ జిల్లా కార్యదర్శి నానబాల రామకృష్ణ, గాదె లక్ష్మినారాయణ, జిల్లా సమితి సభ్యులు సైదా, జాకీర్ తదితరులు పాల్గొన్నారు..

# మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్ షో రూమ్‌లో రక్తదాన శిబిరం

- అత్యవసర సమయాల్లో రక్తదానం ఎంతో విలువైనది
- డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్




ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : మలబార్ గోల్డ్ అండ్ డైమండ్స్, ఖమ్మం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సహకారంతో స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా రక్తదాన శిబిరం నిర్వహించగా, మలబార్ గోల్డ్ డైమండ్ సిబ్బంది శిబిరంలో రక్తదానం చేశారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ చంద్రశేఖర్, చైర్మన్ డాక్టర్ చంద్రమోహన్ హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అత్యవసర సమయాలలో ప్రాణాలు కాపాడేందుకు రక్తం చాలా అవసరమని రక్తదానం చేయడం ద్వారా ఎంతోమంది ప్రాణాలను కాపాడవచ్చునని తెలిపారు.

తెలంగాణ ముచ్చట్లు
TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# రుణమాఫీలో దొందూ, దొందే!?

## ఆమ్ఆద్మీపార్టీ ధ్వజం!

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : రుణమాఫీ విషయంలో కాంగ్రెస్, బిఆర్యస్ రెండు ప్రజల్ని మోసగించాయని ఆమ్ఆద్మీపార్టీ తెలంగాణా కోర్కమిటీ సభ్యులు నల్లమోతు తిరుమల రావు, ఆమ్ఆద్మీపార్టీ రైతుసంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి స్వర్ణ సుబ్బారావు లు నేడొక పత్రికా ప్రకటనలో విమర్శించారు.మన్మోహన్ సింగ్ చేసిన రుణమాఫీ మాత్రమే సంపూర్ణ మైన రుణమాఫీ గా పేర్కొన్నారు.గత అసెంబ్లీ ఎన్నికల ముందు అనేక తప్పుడు నిభందనలు పెట్టి హడావిడి గా 25శాతం రైతుల వడ్డీ మాత్రమే , బిఆర్యస్ ప్రభుత్వం మాపీ చేసిందని,గత అసెంబ్లీ ఎన్నికల ముందు రైతులు రుణమాఫీ సంపూర్ణంగా చేస్తామన్న కాంగ్రెస్, అదికారంలోకి వచ్చిన కాంగ్రేసు ప్రభుత్వం అనేక నిభందనలు, హార్డిల్స్ పెట్టి 50శాతం రైతులు రుణమాఫీ మాత్రమే చేశారని అన్నారు. కాంగ్రేస్, బిఆర్యస్ పార్టీలకు రుణమాఫీ గురించి చెప్పుకునే అర్హత గానీ,సవాళ్ళు, ప్రతిసవాళ్లు చేసుకునే నైతికత కానీ వారికి లేవని అన్నారు. ఈరెండుపార్టీలు రైతు రుణమాఫీ విషయంలో చెప్పిన దానికి, చేసిన దానికి మద్య చాలా వ్యత్యాసం ఉందని, ఇరువురు రైతుల్ని నిలువునా దగా చేశారనిఅన్నారు. కొందరు సన్న, చిన్న కారు రైతులు రేషన్ కార్డులు లేక రుణమాఫీ అర్హత కొల్పోతే! కౌలు రైతులు,పోడు రైతుల గురించి అసలు పట్టించుకోలేదని విమర్శించారు.వీరిద్దరి రుణమాఫీ వ్యవహారం రచ్చకెక్కిన తోడికోడళ్ళు మాదిరిగా తిట్టుకోవడం తప్ప! రైతుల్ని మోసగించడం లో దొందూ-దొందేనని అన్నారు.సవాళ్ళ ప్రతిసవాళ్లు మాని గ్రామాల్లోకి వస్తే ఈరెండు పార్టీ లో దొంగ వ్యవహారం రైతులే బహిర్గతం చేస్తారని అన్నారు.ఎన్నికలముందు సంపూర్ణ రుణమాఫీ హామీ ఇచ్చిన ఈరెండు పార్టీల నాయకులు సవాళ్ళు మాని రైతులకు బహిరంగ క్షమాపణ చెప్పాలని వారాప్రకటనలో కోరారు.ఇప్పటికైనా కాంగ్రెస్ ప్రభుత్వం తప్పు దిద్దుకొని 5ఎకరాలలోపు రైతులు రుణమాఫీ హామీ ప్రకారం జీఓ లో నిభందనలు తొలగించి రుణం మాఫీ చేయాలని కోరారు.ఎవరెన్ని ప్రచారం రుణమాఫీ పై చేసుకున్న వారి నిభందనల మోసానికి గురైనరైతుల ఆగ్రహాన్ని చవిచూడకతప్పదని అన్నారు.అసత్యప్రచారాలు మాని ఇప్పటికైనా ప్రభుత్వం తప్పు సరిదిద్దుకొని సంపూర్ణ రుణమాఫీ చేయాలని వారు డిమాండ్ చేశారు.

# యస్.బి.ఐ.టి. కళాశాలలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : స్థానిక ఖమ్మం యస్.బి.ఐ.టి. ఇంజనీరింగ్ కళాశాలలో గురువారం 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా జాతీయ జెండాను కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి ఆవిష్కరించారు. అనంతరం కళాశాల చైర్మన్ గుండాల కృష్ణ మాట్లాడుతూ మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవించే స్వాతంత్ర్యం అని గుర్తు చేశారు. స్వాతంత్ర్యం అనుభవించటం అంటే మరింత భాద్యతగా మెలగటమని తెలిపారు. కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా. జి. ధాత్రి మాట్లాడుతూ సాధించిన స్వాతంత్ర్యం భవష్యత్ తరాలు ఫలప్రదం చేసుకోవాలని సూచించారు. కళాశాల ప్రిన్సిపాల్ డా. జి. రాజ్ కుమార్ మాట్లాడుతూ, స్వాతంత్ర్యం కోసం పోరాడే స్థాయి నుండి ప్రపంచంతో పోటీ పడే స్థాయికి ఎదిగామని, ఈ క్రమంలో ఎంతో నేర్చుకున్నామని, ప్రపంచంలో బలమైన శక్తిగా తయారయామని, భవిష్యత్తు మనదేనని వారు విద్యార్థులనుద్దేశించి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డా. కె. అమిత్ బింధాజ్, అకడమిక్ డైరెక్టర్స్, గంధం శ్రీనివాసరావు, డా. ఎ.వి.వి. శివ ప్రసాద్, జి. ప్రవీణ్ కుమార్, డాఎం జె. రవీంద్రబాబు, డా? యన్. శ్రీనివాసరావు, వివిధ విభాగ అధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# సర్వజ్ఞ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవ వేడుకలు





ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను స్థానిక వీడియోస్ కాలనీలోని సర్వజ్ఞ పాఠశాల ప్రాంగణంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల డైరెక్టర్ కె. నీలిమ జాతీయ జెండాను ఆవిష్కరణ గావించారు. తదనంతరం జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ దేశంలో ఆగస్టు 15న త్రివర్ణ పతాకం రెపరెపలాడుతుందని. 200 ఏళ్ల బ్రిటిష్ ప్రభుత్వ పాలన నుంచి విముక్తి కోసం ఎందరో మహానుభావులు సుదీర్ఘ పోరాటం సాగించారని. దీని ఫలితంగా దేశానికి 1947 ఆగస్టు 15న స్వాతంత్రం సిద్ధించిందని తెలుపుతూ మన స్వాతంత్ర్య సమరయోధుల త్యాగాలను గుర్తుచేశారు. మనం భారత దేశంలో పుట్టడమే ఎంతో గర్వించదగ్గ విషయమని ఇటువంటి పుణ్యభూమిలో పుట్టిన మనం ఎంతో నిబద్ధతతో, పట్టుదలతో చదువులో రాణించాలని విద్యార్థులను కోరారు. భారత దేశ స్వాతంత్ర సముపార్జన కోసం స్వేచ్ఛాయుత పాలన కోసం ప్రాణాలు అర్పించిన మహనీయులను ఆమె ఈ సందర్భంగా కొనియాడారు. ఈ సందర్భంగా చిన్నారులకు డ్రాయింగ్, ఎలక్యూ షన్, ఎస్సై వైటింగ్స్ పోటీలు. నిర్వహించారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బహు మతులను అందించారు. డైరెక్టర్స్ ఆర్.వి. నాగేంద్ర కుమార్, నీలిమ చిన్నారులకు మరియు అధ్యాపక బృందానికి 78వ స్వాతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు అందించారు. పలువురు చిన్నారులు దేశం కోసం ప్రాణాలు అర్పించిన వీరుల వేషధారణలో అలరించారు. తేనెల తేటల, ఇండియా వాలా, దేశం మనదే, ఎగురుతున్న జెండా, జై హింద స్థాని, అంటూ సాగిన నృత్యాలు విద్యార్థులను అలరించింది. విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు ఆద్యంతం రసవత్తరంగా సాగాయి. ఈ వేడుకలలో ప్రధానోపాధ్యాయులు, అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రికి స్వాగతం పలికిన ఎంపీ రఘురాం రెడ్డి



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు :భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ములకలపల్లి మండలం పూసుగూడెంలోని సీతారామ ప్రాజెక్ట్ పంప్ హౌస్ మోటార్లను స్విచ్ ఆన్ చేసి ప్రారంభించడానికి వచ్చిన ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కి ఖమ్మం ఎంపీ రామ సహాయం రఘురాంరెడ్డి గురువారం ఘన స్వాగతం పలికారు. హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ లో వచ్చిన రేవంత్ రెడ్డికి హెలిపాడ్ వద్ద పుష్పగుచ్ఛమిచ్చి శాలువా కప్పారు. అనంతరం రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇరిగేషన్ డెవలప్మెంట్ కార్పొరేషన్ చైర్మన్ మువ్వా విజయబాబు, ఇతర ప్రజాప్రతినిధులతో కలిసి ప్రాజెక్టు వద్దకు వెళ్లారు.

# జాతీయ జెండాను ఆవిష్కరించిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : ఖమ్మం నగరంలోని పోలీస్ హెడ్ క్వార్టర్స్ పరేడ్ గ్రౌండ్స్‌లో నిర్వహించిన భారత స్వాతంత్ర దినోత్సవ వేడుకల్లో ముఖ్యఅతిథిగా హాజరైన రాష్ట్ర ఉపముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క జాతీయ జెండాను ఆవిష్కరించి సిటీ ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల నుంచి గౌరవ వందనం స్వీకరించారు. ముందుగా పోలీస్ పరేడ్ గ్రౌండ్‌కు చేరుకున్న డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కకు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, పోలీస్ కమిషనర్ సునీల్ దత్ ఘనంగా స్వాగతం పలికారు. ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలుపుతూ ప్రభుత్వ అభివృద్ధి, సంక్షేమ కార్యకామాలలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులు కావాలని, ప్రభుత్వ పథకాలు అందరూ సద్వినియోగ పర్చుకొని ఆర్థికాభివృద్ధి సాధించాలని డిప్యూటీ సీయం అన్నారు.

# భారతదేశంలో తెలంగాణను అగ్రగామిగా నిలిపే ప్రయత్నం



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : కాంగ్రెస్ హయంలో భారతదేశంలోని తెలంగాణను అగ్రామిగా నిలిపే ప్రయత్నం జరుగుతోందని, ముగ్గురు మంత్రులు మల్లు భట్టి విక్రమార్క, పొంగులేటి శ్రీనివాస రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు నేతృత్వంలో జిల్లాకు అభివృద్ధి ఫలాలు దక్కుతున్నాయని ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో జరిగిన 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకురాలు మద్దినేని బేబి స్వర్ణకుమారి, క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పేర్కొన్నారు. జెండా ఆవిష్కరణ అనంతరం జరిగిన కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ మహనీయుల ఆశయాలను ఆదర్శంగా తీసుకుని స్వాతంత్ర్యం అనంతరం మనదేశం శాస్త్ర, సాంకేతిక రంగాల్లో గణనీయ అభివృద్ధిని సాధించి అగ్రదేశాల స్థాయిన నిలిచిందన్నారు. రెవెన్యూ శాఖ మంత్రిగా పొంగులేటి శ్రీనివాస రెడ్డి తన సొంత నియోజకవర్గాన్ని అభివృద్ధిలో కొత్తపుంతలు తొక్కుతోందని అన్నారు.

# ఇచ్చిన హామీలన్నీ అమలు చేస్తున్నాం

- "సీతారామ"పై బీఆర్ఎస్ వి పచ్చి అబద్ధాలు
- ముగ్గురు మంత్రుల నేతృత్వంలో విస్తృత అభివృద్ధి
- ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి
- కూసుమంచిలోని పొంగులేటి క్యాంప్ కార్యాలయంలో జాతీయ జెండావిష్కరణ



ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, తెలంగాణ ముచ్చట్లు : ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలన్నింటినీ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, ఆరు గ్యారెంటీలను ఆచరణలో పెట్టామని ఖమ్మం ఎంపీ రామసహాయం రఘురాం రెడ్డి అన్నారు. 78వ స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకుని గురువారం ఆయన రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి కూసుమంచి క్యాంపు కార్యాలయంలో జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం మాట్లాడుతూ రూ. 2 లక్షల వరకు రైతు రుణమాఫీని ముఖ్యమంత్రి వైరాలో ప్రారంభిస్తున్నారని తెలిపారు. గత ప్రభుత్వం రుణమాఫీని అసలు పట్టించుకోనే లేదని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ఈ ఏడు నెలల కాలంలోనే ఎంతో చేసిందని, పదేళ్ల బీఆర్ఎస్ పాలనలో చేసింది శూన్యమని తెలిపారు. సీతారామ ప్రాజెక్ట్ 80 శాతం వారే పూర్తి చేసినట్లుగా చెబుతున్నారని, అవన్నీ పచ్చి అబద్దాలని ఎంపీ రఘురాం రెడ్డి విమర్శించారు. రూ. 19వేల కోట్ల వ్యయంతో ఈ ప్రాజెక్టును గత ప్రభుత్వ పాలనలో చేపడితే వారు ఖర్చుపెట్టింది కేవలం రూ. 7వేల కోట్లేనని, ఆ తర్వాత నిధులను కేటాయించి పనులు పూర్తిచేయిస్తోంది కాంగ్రెస్ ప్రభుత్వమే అని అన్నారు. బీఆర్ ఎస్ పాలనలో కట్టిన కాళేశ్వరం ప్రాజెక్ట్ ఉంటుందో, కూలుతుందో తెలియని పరిస్థితి నెలకొందని విమర్శించారు. కాంగ్రెస్ పై నమ్మకంతో ప్రజలు పట్టం కట్టారని, బీఆర్ఎస్ వారు కాస్త ఓపిక పట్టి తాము చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను చూడాలని సూచించారు. జిల్లాకు చెందిన ముగ్గురు మంత్రివర్యులు ఉభయ జిల్లాలను అభివృద్ధి పథంలో నడిపించేందుకు పూర్తి స్థాయిలో కృషి చేస్తున్నారని ఈ సందర్భంగా ఎంపీ రఘురాం రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో..: మాజీ ఎంపీపీలు జూకూరి గోపాలరావు, శ్రీనివాస్ నాయక్, కొప్పుల అశోక్, నాయకులు శ్రీనివాసరెడ్డి, హఫీజుద్దీన్, కొడాలి గోవిందరావు, జొన్నలగడ్డ రవి, కొప్పుల చంద్రశేఖర్, బజ్జూరి వెంకటరెడ్డి, వెన్నపూసల సీతారాములు, భీష్మా చారి, రామిరెడ్డి, సుధాకర్ రెడ్డి, సూర్యనారాయణ రెడ్డి, బారి వీరభద్రం, పెంద్ర అంజయ్య, వినోద, తదితరులు పాల్గొన్నారు.

# రెపరెపలాడిన ముప్వన్నెల జెండా

- ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు
- చూపరులను ఆకట్టుకున్న విద్యార్థుల సాంస్కృతిక కార్యక్రమాలు
- విద్యార్థులకు అందించిన బమ్మెరపోతన అవార్డ్ ఫర్ ఎక్సిలెన్సీ
- ఉద్యోగులకు ఉత్తమ సేవ అవార్డులు





వేలేరు, **తెలంగాణ ముచ్చట్లు :** మండల కేంద్రం వేలేరులోని తాసిల్దార్ కార్యాలయంలో తాసిల్దార్ కోమి, ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీడీవో లక్ష్మీ ప్రసన్న, పోలీస్ స్టేషన్లో ఎస్సై ఏ సురేష్, జెడ్పిహెచ్ఎస్ వేలేరులో హెచ్ఎం జి రాజన్న, ఎంపీపీఎస్ వేలేరులో హెచ్ఎం లీలాబాయి, మండలకేంద్రం వేలేరుతో పాటు గ్రామాలలో ప్రభుత్వ, ప్రయివేట్ కార్యాలయాలు, పాఠశాలల్లో, నలుకూడళ్లలో, అంబేద్కర్ విగ్రహాల వద్ద, వివిద రాజకీయ, ప్రజా సంఘాల ఆద్వర్యంలో ముప్వన్నెల జెండాను ఎగురవేసి 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం వేలేరులోని అంబేద్కర్ సెంటర్ వద్ద జడ్పిహెచ్ఎస్ వేలేరు విద్యార్థులు పిరమిడ్ ఆకారంలో నిలబడి జాతీయ జెండాను ఊపుతూ జాతీయ ఐక్యతను తెలిపారు. ఎంపీపీఎస్ వేలేరు విద్యార్థులు వివిధ జాతీయ గేయాలకు నృత్య ప్రదర్శన చేసి గ్రామ ప్రజలను అలరించారు. "పాటశాలల్లో " జడ్పిహెచ్ఎస్ వేలేరులో బిగ్ హెల్ప్ బమ్మెర పోతన అవార్డు ఫర్ ఎక్సలెన్సీ వారు ప్రతి సంవత్సరం అందించే మొదటి, ద్వితీయ బహుమతులను హెచ్ ఎం రాజన్న ఆద్వర్యంలో విద్యార్థులకు అందించారు. ఈ సందర్భంగా హెచ్ ఎం జి రాజన్న వివరాలు వెల్లడిస్తూ 2023 -24 సంవత్సరంలో 10వ తరగతిలో అత్యధిక మార్కులు 9 .7 జిపిఏ సాధించి మొదటి స్థానంలో నిలిచిన పల్లా సాహితి, సాహిత్యలకు రూ 3 వేలు, ద్వితీయ స్థానానికి రూ 2 వేలు ఆరు నుంచి తొమ్మిదవ తరగతి విద్యార్థులకు మొదటి స్థానంలో నిలిచిన వారికి రూ 3 వందలు, రెండవ స్థానంలో నిలిచిన విద్యార్థికి రూ 2 వందల రూపాయల నగదును అందించారు. విద్యార్థులు క్రమశిక్షణతో చదువులో పోటీపడి ఈ విదంగా ప్రతి సంవత్సరం అవార్డులు అందుకొని జీవితంలో మంచిగా ఎదగాలన్నారు. అదేవిదంగా 2023 - 24 విద్యా సంవత్సరంలో 10 వ తరగతిలో మొదటి స్థానంలో నిలిచిన విద్యార్థులు పల్లా సాహిత్య, సాహితిలకు వేలేరు గ్రామానికి చెందిన వ్యాపారవేత్త గౌరీశెట్టి వెంకటేశ్వర్లు సిల్వర్ మెడల్స్ అందజేసారు. "ఉత్తమ సేవ అవార్డులు అందుకున్న వారికి అభినందన" వేలేరు పోలీస్ స్టేషన్‌లో జాతీయ జెండా ఆవిష్కరణ అనంతరం ఎస్సై అజ్మీర సురేష్ మాట్లాడుతూ ఫ్రెండ్లీ పోలీసింగ్ ప్రతిబింబించేలా ప్రజలకు సేవలందించాలన్నారు. 78వ స్వాతంత్ర దినోత్సవము సందర్భంగా ఉత్తమ సేవ అవార్డ్ పొందిన హెడ్ కానిస్టేబుల్ వెంకటయ్య ను, పిసి నుండి హెడ్ కానిస్టేబుల్‌గా ప్రమోషన్ పొందిన సుందర్ రాజును తన సిబ్బందితో కలిసి ఎస్సై అభినందించారు. ఎంపిడిఓ కార్యాలయం వేలేరులో డిప్యుటేషన్ పై విధులు నిర్వహిస్తున్న టైపిస్ట్ సిహెచ్ రవీందర్, కార్యదర్శి రాజిరెడ్డిలకు ఉత్తమ సేవా అవార్డ్ రావడం పట్ల ఎంపిడిఓ లక్ష్మిప్రసన్న తన సిబ్బందితో కలిసి అబినందనలు తెలిపారు. కార్యక్రమాలలో ప్రభుత్వ అధికారులు, మాజీ ప్రజాప్రతినిధులు, నాయకులు, ప్రజలు పాల్గొన్నారు.

# దరిపల్లిలో ఘనంగా 78 వ స్వాతంత్ర దినోత్సవం

ఉమ్మడి ఖమ్మం బ్యూరో చీఫ్, **తెలంగాణ ముచ్చట్లు :** ఖమ్మం రూరల్ మండలం సత్యనారాయణపురం కొత్తూరు గ్రామం శివారులో గల దరిపల్లి అనంత రాములు కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (బీటెక్ పాలిటెక్నిక్ ఎంబీఏ ఎంటెక్) నందు స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్ స్వాతంత్ర దినోత్సవ సందర్భంగా జాతీయ జెండాను ఎగరవేశారు. ఈ సందర్భంగా విద్యార్థినీ విద్యార్థులను ఉద్దేశించి డాక్టర్ దరిపల్లి కిరణ్ మాట్లాడుతూ దేశీయ సంస్థలోనే కాకుండా విదేశాలలో అన్నిచోట్ల ప్రతి కంపెనీ లో భారతీయులు ఉన్నారని కొత్త కొత్త ఇన్నోవేషన్స్ ని కనిపెట్టి తద్వారా భారత దేశ ప్రతిష్టను ఇనుమడింప చేయాలని ప్రతి విద్యార్థి దాని కోసం కష్టపడి ఆలోచనాశక్తిని పదును పెట్టి కొత్త కొత్త ఆవిష్కరణలు చేయాలని అభిలషించారు. దరిపల్లి కళాశాల నందు భవిష్యత్తులో వచ్చే ఉద్యోగాలకి అవసరమైన కోర్సులు గుర్తించి వాటిని నూతనంగా పాలిటెక్నిక్ డిప్లమా, బి.టెక్ మరియు ఎంటెక్ కోర్సుల్లో కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్ – ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ మిషన్ లెర్నింగ్, డేటా సైన్స్, నెట్వర్క్, క్లౌడ్ కంప్యూటర్ అండ్ బిగ్ డేటా ప్రవేశపెట్టి తద్వారా ఖమ్మం పట్టణ మరియు రూరల్ మరియు చుట్టుపక్కల ప్రాంతాల విద్యార్థినీ విద్యార్థుల ప్లేస్మెంట్ లక్ష్యంగా కళాశాల పనిచేస్తుందని ఈ సందర్భంగా ప్రిన్సిపల్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భాగంగా కళాశాలకి అటెండెన్స్ పర్ఫామెన్స్ లో ముందుగా ఉన్న రమ్య మరియు అకాడమిక్స్ లో మొదటి ర్యాంకు తెచ్చుకున్న స్పందన విద్యార్థినిలకు కళాశాలకు విశిష్ట అతిథిగా విచ్చేసిన రంజిత్ గారు మరియు కళాశాల అకడమిక్ డీన్ శిరీష చేతుల మీదుగా గోల్డ్ మెడల్ ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి మాట్లాడుతూ కళాశాలలో అన్నింటిలో బెస్ట్ ఇచ్చిన విద్యార్థిని విద్యార్థులకు స్టూడెంట్ ఆఫ్ ది ఇయర్ అవార్డును ప్రధానం చేయబోతున్నట్లు చెప్పారు. అంతేకాకుండా మన డేర్ కళాశాల నుంచి కోర్సు పూర్తి చేసిన అనేకమంది పూర్వ విద్యార్థులు దేశ విదేశాలలో గవర్నమెంట్ లేక ప్రైవేట్ ఉద్యోగాలను మరియు కొంతమంది స్వయం ఉపాధి పొంది ఉన్నారని ఈ సందర్భంగా వారి అందర్నీ ఆలమ్మి కనెక్ట్ ప్రోగ్రాం ద్వారా చదువుతున్న విద్యార్థులకు, చదువు పూర్తి చేసిన విద్యార్థులను కలిపి తద్వారా వారికి వివిధ కంపెనీలలో ప్లేస్మెంట్ కొరకు చక్కని అవకాశం కలుగుతుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో దరిపల్లి విద్యాసంస్థల అధినేత మరియు ప్రిన్సిపాల్ డాక్టర్ దరిపల్లి కిరణ్, కళాశాల కరస్పాండెంట్ దరిపల్లి స్వాతి, ఎన్ఎస్ఎస్ మరియు యుబిఏ కోఆర్డినేటర్ రమ్యశ్రీ, వివిధ విభాగాల అధిపతులు రవికుమార్, రమేష్ శిరీష, పుల్లయ్య, సంజన, రవి, కళాశాల సిబ్బంది ప్రవీణ్, ప్రసన్న, రెహానా, యశోద సుజాత, రామకోటి మరియు విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.






## జాతీయ జెండాను ఎగరేసిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



బజార్ హత్నూర్, **తెలంగాణ ముచ్చట్లు :** 78వ భారత స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా బోథ్ మండల కేంద్రంలో గల ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బోథ్ శాసన సభ్యులు అనిల్ జాధవ్ జాతీయ జెండాను ఎగురవేసి జెండా పండుగను ఘనంగా కార్యకర్తలు, అనుచరులతో జరుపుకొన్నారు. జాతీయ గీతాన్ని ఆలపించి ప్రజలందరికీ స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ మేరకు ఎమ్మెల్యే అనిల్ జాధవ్ మాట్లాడుతూ స్వాతంత్ర్యం కోసం ఎందరు మహాను భావులు వారి ప్రాణాలు త్యాగాలు చేశారని స్మరించుకున్నారు. అనంతరం బోథ్ గ్రామ పంచాయతీ కార్మికులను సన్మానించి వారి సేవలను కొనియాడుతూ కార్మికులను అభినందించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ నాయకులు, కార్యకర్తలు, అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లాలో ఘనంగా స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు



చిత్తూరు జిల్లా, **తెలంగాణ ముచ్చట్లు :** చిత్తూరు జిల్లా ఎస్పీ క్యాంప్ ఆఫీస్ నందు ఘనంగా 78వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు నిర్వహించారు. జాతీయ పతాకాన్ని ఆవిష్కరించిన చిత్తూరు జిల్లా ఎస్పీ వి.ఎన్. మణికంఠ చందోలు, ఐపీఎస్. పోలీసు సిబ్బంది నుంచి గౌరవ వందనం స్వీకరించి జెండా వందనం గావించారు. ఈ సందర్భంగా, పోలీసు సిబ్బందికి స్వాతంత్ర్య దినోత్సవ శుభాకాంక్షలు తెలిపి స్వీట్స్ పంపిణీ చేశారు. కార్యక్రమంలో చిత్తూరు ఎస్పీ సతీమణి శ్రీమతి హర్షిత కూడా పాల్గొని విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపి మిఠాయిలను పంపిణీ చేశారు. ఈ వేడుకల్లో ఆర్. ఐ. భాస్కర్ మరియు క్యాంప్ ఆఫీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## గౌరీ శంకర్‌కు యూనివర్సిటీ స్థాయి ఉత్తమ ప్రోగ్రాం అధికారి అవార్డు



పాడేరు, **తెలంగాణ ముచ్చట్లు :** పాడేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల జాతీయ సేవా పథకం సీనియర్ ప్రోగ్రాం అధికారి గౌరీ శంకర్‌కు 2022- 23 సంవత్స రానికి గాను అత్యున్నతమైన ఆంధ్ర విశ్వవిద్యాలయ స్థాయి ఉత్తమ ప్రోగ్రాం అధికారి అవార్డు లభించింది. స్వాతంత్ర దినోత్సవ వేడుకల సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ బాస్కెట్ బాల్ గ్రౌండ్స్‌లో జరిగిన సంబరాల్లో భాగంగా విశ్వవిద్యాలయ ఉప కులపతి ఆచార్య జి. శశి భూషణ రావు గౌరీ శంకర్‌ను శాలువాతో, మెమెంటోతో, మెడల్‌తో, ప్రశంసా పత్రంతో ప్రత్యేకంగా అభినందించారు. గిరిజన ప్రాంతాలలో ప్రభుత్వ సంక్షేమ పథకాలను శక్తివంతంగా అమలు చేసినందుకుగాను మరియు రక్తదానం, స్వచ్ఛభారత్, మహిళా సాధికారత తదితర అంశాలలో విశేష కృషి చేసినం దుకు గాను ఈ అవార్డు లభించింది. ఈ సందర్భంగా ఆంధ్ర విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య ఎన్. కిషోర్ బాబు, జాతీయ సేవా పథకం ప్రోగ్రాం కో-ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.హరనాథ్, జిల్లా ప్రోగ్రామ్ అధికారి ఇ.పి.ఎస్. భాగ్యలక్ష్మి అభినందించారు.

తెలంగాణ ముచ్చట్లు TELANGANA MUCHATLU
TELTEL12273
తెలుగు దిన పత్రిక

# రవీంద్ర భారతిలో ఘనంగా స్వాతంత్ర దినోత్సవ వేడుకలు




ఆమదాలవలస, **తెలంగాణ ముచ్చట్లు :** స్థానిక ఆమదాలవలస రవీంద్ర భారతి పాఠశాలలో 78వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. భారతదేశాన్ని బ్రిటీష్ వారు క్రమక్రమంగా ఆక్రమించుకుంటూ దేశంలోని చాలా భాగాన్ని తమ పరిపాలన క్రిందకు, కొన్ని రాజ్యాలను తమ ప్రభావం క్రిందకు తీసుకువచ్చారు. 19వ శతాబ్ది తొలినాటికి వారి ఆధిపత్యం పూర్తిగా స్థిరపడిపోయింది. 1858 వరకూ భారత దేశ సార్వభౌమునిగా మొఘల్ పరిపాలకులే ఉన్నా 19వ శతాబ్ది తొలినాళ్ళ నుంచే వారి ప్రాభవం తగ్గుతూ వచ్చింది. చివరకు 1857లో ప్రథమ స్వాతంత్ర్య సంగ్రామం జరిగి దానిలో సిపాయిలు, రాజులు ఓడిపోయాక 1858లో బ్రిటీష్ రాణి భారత సామ్రాజ్య ధినేత్రి అయ్యాక దేశం బ్రిటీష్ పాలన కిందకి వచ్చింది. బ్రిటీష్ పరిపాలన నుంచి భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చేందుకు జరిగిన అనేకమైన పోరా టాల్లో ఎందరో దేశభక్తులు పాల్గొన్నారు. ప్రపంచ రాజకీయాల నేపథ్యం లోనూ, భారతీయ స్వాతంత్ర్య పోరాటాల ఫలంగానూ దేశానికి 1947 ఆగస్టు 14న అర్ధరాత్రి సమయంలో స్వాతంత్ర్యం వచ్చిందని, ఈరోజు మన స్వాతంత్ర సమరయోధుల అలుపెరుగని పోరాటాన్ని ధీరత్వాన్ని గుర్తు చేస్తుందని సుదీర్ఘ పోరాటం మరియు ఎన్నో ప్రాణ త్యాగాల తర్వాత మనకు స్వతంత్రం లభించిందని వ్యక్తిగత పెరుగుదల మరియు అభివృద్ధి, ఆర్థిక స్థిరత్వం, స్వయం సమృద్ధి, సృజనాత్మకత మరియు ఆనందం కోసం స్వతంత్రంగా ఉండడం ముఖ్యమని ముఖ్య అతిథిగా విచ్చేసిన డాక్టర్ ఏమ్. కృష్ణ ప్రసాద్ అన్నారు. నార్త్ ఆంధ్ర జోనల్ ఇన్చార్జ్ ఎన్.వెంకటేష్ మాట్లాడుతూ ఈ స్వాతంత్రం వ్యక్తులు తమ జీవితాలను నియంత్రించుకోవ డానికి వారి కలలను కొనసాగించడానికి మరియు ఇతరులపై ఆధారపడ కుండా కొత్త అవకాశాలను అన్వేషించడానికి వీలు కల్పిస్తుందని అన్నారు. భారతదేశం స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరుపుకునేందుకు సిద్ధమవుతోంది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వం ప్రతి ఏడాది హర్ ఘర్ తిరంగ పేరుతో భారీ ప్రచారం చేపట్టింది. దేశ ప్రజలందరూ తమ తమ ఇళ్లపై జాతీయ జెండా ఎగురవేయాలని సూచిస్తోంది. ఇందు కోసం పోస్టాఫీసుల్లో తక్కువ ధరల్లో అంటే కేవలం 25 రూపాయలకే ఆర్డర్ చేసుకునే సదుపాయం కూడా తీసుకువచ్చింది.

# వాడవాడలా ఊరూరా ఘనంగా స్వాతంత్ర దినోత్సవ సంబరాలు



వజ్రపుకొత్తూరు, **తెలంగాణ ముచ్చట్లు :** వాడవాడలా ఊరూరా 78 వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకున్నారు పాఠశాలలు, ప్రభుత్వ కార్యాలయాలు, పోలీస్ స్టేషన్ మండల విద్యా శాఖ కార్యాలయం, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం మండల పరిషత్ కార్యాలయం, మండల తహసీల్దార్ కార్యాలయం సచివాలయాలు ఆవరణలో ఆయా శాఖలకు సంబందించిన అధికారులు, నాయకులు, సర్పంచులు స్వాతంత్ర జెండాను ఆవిష్కరించారు. హుకుంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ఆవరణలో జరిగిన సభకు హెచ్ ఎం ది. కళ్యాణి అధ్యక్షత వహిస్తూ పాఠశాల అభివృద్ధి నుద్దేశించి మాట్లాడారు. పాఠశాలకు మంచి నీటి సమస్య ఉందని, గతంలో ఉన్న ఆర్ ఒ ప్లాంట్ పాడై పోయిందని దాతలు ముందుకు వచ్చి ఆర్ ఓ ప్లాంట్ ఏర్పాటు చేయాలని, మినీ విద్యుత్ ట్రాన్సఫార్మర్ ఆవశ్యకత ఉందని, ఉపాధ్యాయుల కొరతతో పాటు నాన్ టీచింగ్ స్టాఫ్ కొరత గత 30 ఏండ్లగా ఉందని విద్యార్దులు ఇతర పాఠశాలలకు వెళ్లి పోతున్నారని వీర్ని అరికట్టక పోతే రానున్న కాలంలో టీచర్స్ కొరత ఏర్పడుతోందని తెలిపారు. గ్రామ ప్రజలు సహకరుంచా లన్నారు. సర్పంచ్ మామిడి భాస్కరరావు మాట్లాడుతూ పాఠశాల అభివృద్ధికి తన వంతు సహాయం ఉంటుందన్నారు,ట్రాన్స్ ఫార్మర్ కోసం ముందుగా హెచ్ ఎం కళ్యాణి 10000 రూపాయలు ప్రకటిం చగా, సర్పంచ్ మామిడి భాస్కర రావు 5000రూపాయలు ప్రకటించారు. ఈ ఏడాది ఏప్రిల్ లో టెన్త్‌లో అత్యధిక మార్కులుతో పాసైన ముగ్గురు విద్యార్థుల కు ప్రధమ బహుమతి 1100, ద్వితీయ బహుమతి 1000 తృతీయ బహుమతి 900 రూపాయలు నగదును సర్పంచ్ భాస్కర రావు స్వంత డబ్బులు అందజేశారు. వివిధ ఆటలు పోటీల్లో గెలుపొంది న విద్యా ర్థులకు బహుమతులు అంద జేశారు. విద్యార్థినిలు ప్రదర్శించిన జానపద నృత్యాలు పలువుర్ని ఆకట్టుకున్నాయి. ఈ సందర్భంగా సీనియర్ జర్న లిస్ట్ కొండ అప్పారావు వంక శాంతా రావు, మాజీ సర్పంచ్లు సూరాడ పెంటయ్య, కొమర యర్రయ్య చారిటిబుల్ ట్రస్ట్ చైర్మన్ కొమర లక్ష్మి నారాయణ, కొమర కొర్లయ్య వక్తలు ప్రసంగించారు.

# మందస మెయిన్ రోడ్డు సెంటర్‌లో ఘనంగా స్వాతంత్ర సంబరాలు



వజ్రపుకొత్తూరు, **తెలంగాణ ముచ్చట్లు :** మందస మెయిన్ రోడ్డు సెంటర్‌లో ఏపీఎం గొడబ ప్రసాదరావు ఆధ్వ ర్యంలో 78వ స్వాతంత్ర దినోత్సవ సంబరాలు ఘనంగా జరుపుకు న్నారు. మహిళా సంఘాల సభ్యుల తో ర్యాలీ నిర్వహించారు. స్వేచ్ఛా స్వతంత్రం కోసం అమరులైన నాటి త్యాగ మూర్తులను శ్రద్ధాంజలి ఘటించారు. ఈ కార్యక్రమంలో వి.ఏ.ఎలు, నాగమణి, శోభ, నీరజ, శారద, మహిళా సభ్యులు పాల్గొన్నారు.

# కురుక్షేత్ర స్కూల్‌లో 78వ. స్వాతంత్ర వేడుక



బజార్ హత్నూర్, **తెలంగాణ ముచ్చట్లు :** బజార్ హత్నూర్ మండల కేంద్రంలోని కురుక్షేత్ర ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో 78వ స్వాతంత్ర దినోత్సవం వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. స్కూల్ విద్యార్థులతో కలిసి భారత్ మాతాకి జై అంటు ఉరేగింపు కార్యక్రమం నిర్వహించారు. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ సబ్బిడీ నవీన్ కుమార్ జాతీయ జెండాను ఎగురవేశారు. స్టేజి పై విద్యార్థులతో ప్రసంగాలు, జాతీయ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటా పాటలతో డ్యాన్స్‌లు చేయడంతో స్కూల్ వాతావరణం అంతా ఆహ్లాదకరంగ మరింది. అనంతరం స్కూల్ ప్రిన్సిపాల్ భారత దేశం స్వాతంత్ర్యం కోసం బ్రిటిష్ వారితో ప్రాణలకు తెగించి పోరాడిన మహనుబావుల త్యాగాలను గురించి తెలియజేయడం జరిగింది.

# రేవంత్ రెడ్డి చిత్ర పటానికి పాలతో అభిషేకం చేసిన కాంగ్రెస్ శ్రేణులు



బజార్ హత్నూర్, **తెలంగాణ ముచ్చట్లు :**ఇచ్చిన మాట ప్రకారం తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి 2 లక్షల రైతుల స్వల్ప కాలిక ఋణం మాఫీ చేసిన మేరకు ముఖ్యమంత్రి చిత్ర పటానికి బజార్ హత్నూర్ మండలం కాంగ్రెస్ కార్యకర్తలు ఒక రైతు చేనులో కార్యక్రమం ను గురువారం రోజు ఏర్పాటు చేసి పాలతో అభిషేకం చేశారు. బజార్ హాత్నూర్ మండలంలో జరిపిన ఈ కార్యక్రమంలో తాజా మాజీ జడ్పీటీసీ మల్లెపూల నర్సయ్య, మండల అధ్యక్షుడు కాంగ్రెస్ అధ్యక్షులు పాండురంగ్, ఏ ఎం సీ డైరెక్టర్ పోరెడ్డి నారాయణ, కాంగ్రెస్ కార్యకర్తలు విఠల్, రమణ, రాజు, కిషన్, పాండు, మహబూబ్ పాషా,రామకృష్ణ నరేష్, దయానంద్, నామ్దేవ్, పలువురు రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో 78వ స్వాతంత్ర వేడుకలు

**తెలంగాణ ముచ్చట్లు :** ప్రిన్సిపాల్ డాక్టర్ వనము చిట్టి అబ్బాయి గారు ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదానంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముందుగా జాతీయ జెండాను ఎగురవేశారు. దీనిలో భాగంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ యువత సేవా దృక్పథాన్ని అలవర్చుకోవాలని సరైన మంచి మార్గాల్లో నడుచుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. కల్చరల్ కమిటీ వారు జాతీయ గేయాలను ఆలపించారు. తదనంతరం కళాశాలలో జరిగే క్రీడా పోటీలలో ప్రతిభ కనబరిచిన వారికి ప్రిన్సిపాల్ చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.



# ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ఘనంగా 78వ స్వాతంత్ర దినోత్సవం



ఆదిలాబాద్, **తెలంగాణ ముచ్చట్లు :** ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ చౌరస్తాలో గురువారం రోజు ఎమ్మార్పీఎస్ పట్టణ కమిటీ బాధ్యులు పసుల వేణు మాదిగ అధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ జెండా గద్దె వద్ద ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జాతీయ జెండాను ఎగుర వేసి స్వాతంత్ర వేడుకలను జరిపారు. ఈ మేరకు ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షులు ఆరెల్లి మల్లేష్ మాదిగ పాల్గొని.. జాతీయ జెండాను ఎగరవేసిన అనంతరం ఆయన మాట్లాడారు. ఆంగ్లేయుల అరాచక బానిస పాలన నుండి దేశాన్ని విముక్తి చేయడం కోసం.. దేశ స్వతంత్ర సమరయో ధులు అనేక పోరాటాలు చేసి కొంతమంది తమ ప్రాణాలను సైతం దేశం కోసం త్రుణప్రాయంగా వదిలి బ్రిటిష్ వారి చెరలో నుండి దేశానికి విముక్తి కల్పించారని అన్నారు. అయితే స్వతంత్రం వచ్చి 78 సంవత్సరాలు గడుస్తున్నా.. ఇంకా ఈ దేశంలో సాంఘిక అసమానతలు, సమాజంలో వివక్ష నేటికీ ఎదుర్కొంటు న్నటువంటి వర్గాల పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేకంగా దృష్టి పెట్టి వాటిని రూపుమాపినప్పుడే దేశ ప్రజలందరూ సంపూర్ణ విముక్తి చెంది స్వతంత్రులు అవుతారని తెలుపుతూ, ప్రభుత్వాలకు విజ్ఞప్తి చేశారు.

**ఇదే సందర్భంలో.. 78 సంవత్సరాల స్వతంత్ర భారతదేశంలో రాజ్యాంగ**

బద్ధంగా సమన్యాయంగా పొందాల్సిన రిజర్వేషన్ల కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ నేతృత్వంలో 30 సంవత్సరాలుగా అలు పెరుగని పోరాటం చేస్తే.. దాని ఫలితంగా దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఆగస్టు 1న రిజర్వేషన్లు అణగారిన పేద వర్గాలకు అందరికీ సమానంగా అందాల్సిందే అని స్పష్టత ఇచ్చిందని,ఎస్సీ వర్గీకరణ చేసుకునే అధికారాన్ని రాష్ట్రాలకు కల్పించింది అని తెలిపారు. నిజంగా తాము ఈ సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పును దేశవ్యాప్తంగా ఉన్న మాదిగ ఉపకులాల కోట్లాదిమందికి స్వతం త్రం వచ్చిన రోజుగా భావిస్తూ ఉన్నాం అని చెప్పారు. మంద కృష్ణ మాదిగ నేతృత్వంలో సమాజం పట్ల బాధ్యతమైన ఆలోచనతో దండోరా నడిపిన పోరాట ఫలితంగా.. ఆరోగ్యశ్రీ పథకం. వృద్ధులు, వికలాంగులు, వితంతువులకు, పెన్షన్ల పెంపు. ఆకలి కేకల పోరుతో ఆరు కిలోల బియ్యం, దళిత గిరిజనులకు రక్షణ కవచమైన ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ యాక్టు యధాతథంగా అమలు.. ఇలా అనేక రకాలుగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, అగ్రకుల పేదలకు ఎక్కడ అన్యాయం జరిగినా ఒక బలమైన సామాజిక ఉద్యమముగా పేద అణగారిన వర్గాల గొంతుకగా ఎమ్మార్పీఎస్ దేశంలోనే ఒక సాంఘిక ఉద్యమముగా కొనసాగుతున్నది.. భవిష్యత్తులోకూడా అణిచివేత అవమానాలకు నిరాదరణకు గురవుతున్న వర్గాల పక్షాన మందకృష్ణ మాదిగ నేతృత్వంలో ముందుకెళ్తామ ని దేశ స్వతంత్రం కోసం అమరులైన వారికి ఘనంగా నివాళులర్పిస్తూన్నా మని పేర్కొన్నారు. భారత దేశం కోసం పోరాడిన మహనీయుల అడుగుజాడల్లో వారి ఆశయ సాధనకు ప్రతి ఒక్కరం ముందుకెళ్ళుటకు పిలుపునిస్తూ 78వ స్వతంత్ర దినోత్సవ శుభాకాంక్షలు యావత్ సమాజానికి తెలియజేశారు.

తెలంగాణ TELANGANA MUCHATLU
అనునిత్యం ప్రజల పక్షం
TELTEL12273
ముచ్చట్లు
తెలుగు దిన పత్రిక
ఎడిటర్ : బొల్లెపాక రాజేష్
శుక్రవారం 16 -08- 2024


# సినిమా న్యూస్



# క్యూట్ హీరోయిన్.. బేబీ బంప్ లైఫ్




టాలీవుడ్‌లో పెద్ద సినిమాలతో హిట్స్ అందుకోకపోయినా, ప్రణీత సుభాష్ తన అందంతో తో ప్రేక్షకులను ఆకట్టుకోవడంలో విజయవంతం అయ్యింది. ఆమె పాత్రల్లో ఆమాయకత్వం మరియు నేచురల్ నటన, ఆమెను ప్రేక్షకుల ముందర ప్రత్యేకంగా నిలబెట్టాయి. పెళ్లి తరువాత ప్రణీత సినిమాలకు కొంత దూరంగా ఉన్నా, సోషల్ మీడియాలో ఆమె మాత్రం ఎల్లప్పుడూ దర్శనమిస్తూనే ఉంటుంది. ప్రతిరోజూ కొత్త ఫోటోలు పోస్ట్ చేస్తూ, తన ఫాలోవర్స్ ను ఆకట్టుకుంటోంది. ఆమె గ్లామర్ ఫోటోలు చూసిన అభిమానులు తన వయసు తగ్గినట్లుగా అనిపిస్తుందని కామెంట్స్ చేస్తున్నారు. అలాగే ఆమె మరోసారి తల్లి కాబోతున్నట్లు ఇటీవల క్లారిటీ ఇచ్చింది. ఇక తరచుగా బేబీ బంప్ పోటోలను షేర్ చేసుకుంటోంది. తాజాగా ప్రణీత గాగుల్స్ పెట్టుకొని ఆమె ఇచ్చిన స్టైలిష్ పోజ్ కట్టిపడేసింది. ప్రణీత తన బేబీ బంప్ ను హైలైట్ చేస్తూ మరింత అందంగా కనిపించింది. ఈ ఫోటోల్లో ఆమె ఇచ్చిన పోజ్ నెటిజన్లను ఆకట్టుకునేలా ఉంది. తక్కువ మేకప్ తో కూడా ఆమె తన అందాన్ని ప్రతిబింబించింది. అలాగే బంప్ లైఫ్ అంటూ క్యాప్షన్ ఇచ్చింది. ఇటీవల ప్రణీత మలయాళ మరియు కన్నడ సినిమాలలో నటించింది. పలు డిఫరెంట్ పాత్రలు చేస్తూ, తన టాలెంట్ ను ప్రదర్శిస్తోంది. పెళ్లి అనంతరం రెగ్యులర్ కమర్షియల్ సినిమాలు చేయకుండా పాత్రలను జాగ్రత్తగా ఎంపిక చేసుకుంటూ, ఆమె కెరీర్ ను కొత్త పుంతలు తొక్కిస్తోంది. ప్రణీత తన గ్లామర్ తో సోషల్ మీడియాలో ఫ్యాన్స్ ను ఎప్పటికప్పుడు సర్ ప్రైజ్ చేస్తోంది. 2010లో 'బావ' అనే సినిమాతో తెలుగు తెరకు పరిచయమైన ప్రణీత, ఆ తర్వాత తెలుగు, తమిళ, కన్నడ, మలయాళ భాషల్లో పలు సినిమాలు చేసింది. ఆమె అందం, నటన, మరియు నేచురల్ స్టైల్ ప్రేక్షకుల హృదయాలను గెలుచుకుంది.

# బాలీవుడ్ లో శ్రీలీల తేడా కొట్టదుగా?




సౌత్ లో కమర్షియల్ హీరోయిన్ గా దూసుకుపోతున్న అందాల భామ శ్రీలీల. పెళ్ళిసంద మూవీతో టాలీవుడ్ లోకి అడుగుపెట్టింది. ఈ బ్యూటీ మొదటి చిత్రంతో ఆశించిన స్థాయిలో సక్సెస్ కాలేదు. తరువాత రవితేజకి జోడీగా చేసిన ధమాకా కమర్షియల్ హిట్ అయ్యింది. నెక్ట్స్ వచ్చిన ఆదికేశవ డిజాస్టర్ గా నిలిచింది, భగవంత్ కేసరి మూవీ బ్లాక్ బస్టర్ హిట్ అయిన కూడా శ్రీలీల ఆ చిత్రంలో హీరోయిన్ కాదు. ఈ ఏడాది సంక్రాంతికి గుంటూరు కారం సినిమాతో ఈ బ్యూటీ ప్రేక్షకుల ముందుకొచ్చి సందడి చేసింది. ఈ సినిమాలో సాంగ్స్ బాగున్నా కూడా శ్రీలీల క్యారెక్టర్ కి పెద్దగా ప్రాధాన్యత లేదు. మూవీ కూడా కమర్షియల్ గా ఫెయిల్ అయ్యింది. దీంతో తెలుగులోనే శ్రీలీల కెరియర్ సోసోగా సాగుతోంది. శ్రీలీల హోప్స్ అన్ని కూడా డిసెంబర్ లో రాబోయే రాబిన్ హుడ్ సినిమా మీదనే ఉన్నాయి. ఉస్తాద్ భగత్ సింగ్ తో పాటు రవితేజతో మరో సినిమాని శ్రీలీల చేస్తోంది. ఈ రెండు వచ్చే ఏడాది రానున్నాయి. శ్రీలీల స్టోరీ సెలక్షన్ కరెక్ట్ గా లేదనే మాట సినీ విశ్లేషకుల నుంచి ప్రస్తుతం వినిపిస్తోంది. ప్రస్తుతం హీరోయిన్స్ లలో చాలా మంది తమ పాత్రలకి ప్రాధాన్యత ఉంది అనుకుంటేనే మూవీస్ ఒప్పుకుంటున్నారు. స్టార్ హీరోయిన్ గా పాన్ ఇండియా లెవల్ లో దూసుకుపోతున్న రష్మిక చాలా సెలక్టివ్ గా మూవీస్ చేస్తోంది. భగవంత్ కేసరి సినిమా చూస్తే శ్రీలీల మంచి మంచి టాలెంటెడ్ యాక్టర్ అనిపిస్తుంది. కానీ ఇప్పటి వరకు హీరోయిన్ గా ఆమె ప్రాధాన్యత లేని పాత్రలే చేసిందని ఫిల్మ్ క్రిటిక్స్ అంటున్నారు. దర్శకులు కూడా శ్రీలీలలో గ్లామర్, డాన్స్ టాలెంట్ ని చూసి అవకాశాలు ఇస్తున్నట్లు అనిపిస్తోంది. ఇదిలా ఉంటే ఇప్పుడు శ్రీలీల బాలీవుడ్ లోకి అడుగుపెడుతోంది. సిద్ధార్థ్ మల్హోత్రా హీరోగా తెరకెక్కనున్న మిట్టీ మూవీలో శ్రీలీల హీరోయిన్ గా ఎంపికైందంట. అక్టోబర్ నుంచి ఆమె షూటింగ్ లో జాయిన్ అవ్వనున్నట్లు తెలుస్తోంది. ప్రస్తుతం ఉత్తరాఖండ్ లో ఈ మూవీ రెగ్యులర్ షూట్ జరుగుతోంది. గత కొంతకాలంగా సిద్ధార్థ్ కి బాలీవుడ్ లో సక్సెస్ లు లేవు. అతని సినిమాలకి పెద్దగా బిజినెస్ కూడా జరగడం లేదనే టాక్ వినిపిస్తోంది. బాలీవుడ్ డెబ్యూ సినిమానే అలాంటి స్టార్ కి జోడీగా శ్రీలీల గ్రీన్ సిగ్నల్ ఇచ్చి పెద్ద రిస్క్ చేస్తుందనే మాట వినిపిస్తోంది. సినిమా ఏ మాత్రం తేడా కొట్టిన మరల బాలీవుడ్ దర్శకులు శ్రీలీలపై దృష్టి పెట్టే ఛాన్స్ ఉందదని సినీ విశ్లేషకులు అంటున్నారు. అయితే ఈ చిత్రంలో మంచి బలమైన పాత్రలో శ్రీలీల నటిస్తుందంట. మిట్టీ మూవీ ఆమెకి బాలీవుడ్ లో ఎంత వరకు క్రేజ్ తీసుకొస్తుందనేది అప్పుడే చెప్పలేం.

# మిస్టర్ బచ్చన్‌లో అక్కినేని రిఫరెన్స్



రవితేజ హీరోగా హరీష్ శంకర్ దర్శకత్వంలో రూపొందిన మిస్టర్ బచ్చన్ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాలో రవితేజకు జోడీగా భాగ్య శ్రీ నటించింది. బాలీవుడ్ హిట్ మూవీ రైడ్ కి అధికారిక రీమేక్ గా రూపొందిన మిస్టర్ బచ్చన్ నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చింది. మాస్ రాజా ఫ్యాన్స్ తో పాటు తెలుగు ప్రేక్షకులు ఈ సినిమా కోసం చాలా ఆసక్తిని కనబర్చారు. విడుదలకు ముందు చేసిన భారీ ప్రచారంతో అన్ని వర్గాల ప్రేక్షకుల దృష్టిని ఆకర్షించడంతో పాటు ఆసక్తిని పెంచారు. నేడు ప్రేక్షకుల ముందుకు వచ్చిన ఈ సినిమాలో ఒక సన్నివేశంలో భాగంగా అక్కినేని నాగేశ్వరరావు డాన్స్ మూమెంట్ ను రవితేజ చేసి అందరి దృష్టిని ఆకర్షించాడు. ఒక సన్నివేశంలో భాగంగా అన్నపూర్ణమ్మ డాన్స్ చేయమని రవితేజ ను అడగడం, అప్పుడు రవితేజ అక్కినేని వారి క్లాసికల్ సాంగ్స్ లో కొన్ని సాంగ్స్ కి డాన్స్ మూమెంట్స్ చేశాడు. ఏ హీరో అయినా ఇతర హీరో కి చెందిన సిగ్నేచర్ స్టెప్స్ ను చేస్తే కచ్చితంగా ఆ స్టెప్స్ వైరల్ అవ్వడం మనం చూస్తూ ఉంటాం. ఈ సినిమాలోని ఆ బిగ్ సాంగ్ స్టెప్స్ కూడా అందరి దృష్టిని ఆకర్షిస్తున్నాయి. సోషల్ మీడియాలో ముందు ముందు అప్పుడే రవితేజ చేసిన ఆ స్టెప్స్ వైరల్ అవుతూనే ఉన్నాయి. రవితేజ గతంలో మాదిరిగా వరుసగా సినిమాలు చేయడం, అందులో ఇలాంటి మెరుపులు మెరిపించడం వంటివి చేస్తూ ఉంటే ఫ్యాన్స్ ఆనందం వ్యక్తం చేస్తున్నారు. సక్సెస్ ఫ్లాప్స్ తో సంబంధం లేకుండా రవితేజ బ్యాక్ టు బ్యాక్ సినిమాలు చేస్తున్నాడు. ఇటీవలే మరో రెండు సినిమాలకు ఓకే చెప్పాడు. అందులో ఒకటి షూటింగ్ ప్రారంభం కాగా, మరోటి త్వరలోనే అధికారిక ప్రకటన రాబోతుంది. ఆ సినిమారి అనుదీప్ దర్శకత్వం వహించబోతున్నాడనే వార్తలు వస్తున్నాయి. ఇక మిస్టర్ బచ్చన్ సినిమాల విషయానికి వస్తే పవన్ కళ్యాణ్ తో ఉస్తాద్ భగత్ సింగ్ సినిమాను చేస్తున్నాడు. ఆ సినిమా షూటింగ్ ప్రారంభం అయ్యింది. కానీ పవన్ రాజకీయాలతో బిజీగా ఉండటం వల్ల ఆ సినిమా మధ్య లో ఉంది.

# కంగన నటనకు స్వస్తి? ఇదిగో జవాబు!



కంగన రనౌత్ ఈ ఏడాది రాజకీయాల్లోకి అడుగుపెట్టింది. బీజేపీలో చేరి 2024 లోక్‌సభ ఎన్నికల్లో -మండి-(హిమచల్ ప్రదేశ్) నుంచి పోటీ చేసింది. ఆ స్థానంలో గెలిచి ఎంపీ కూడా అయ్యారు. రాజకీయాలకు సంబంధించిన పనులపై ఎక్కువ సమయం వెచ్చిస్తున్నందున, కంగన సినీ పరిశ్రమను వదిలేస్తుందని అభిమానులు సందేహాలు వ్యక్తం చేస్తున్నారు. తన కొత్త చిత్రం -ఎమర్జెన్సీ%-% ట్రైలర్ లాంచ్‌లో ఇదే ప్రశ్న ఎదురైంది. దీనికి కంగనా మాట్లాడుతూ బాలీవుడ్‌లో తన భవిష్యత్తు తన ప్రేక్షకులపై ఆధారపడి ఉంటుందని అన్నారు. నేను నటించడం కొనసాగించాలా వద్దా? అనేది ప్రజలు నిర్ణయిస్తారని అనుకుంటున్నాను. నేను నాయకురాలిని అవుతానని ఎప్పుడూ చెప్పలేదు. మనం నాయకులుగా ఉండాలని ప్రజలు చెప్పాలి. ఏ పార్టీ సర్వేలు చేసినా.. ఏ ప్రమాణం ప్రకారం టిక్కెట్ ఇవ్వాలన్నా.. నేను ఎన్నికల్లో పోరాడాలనేది ప్రజల అభీష్టం. రేపు %-%ఎమర్జెన్సీ%-% పని చేస్తే (విజయం సాధిస్తే), వారు నన్ను ఎక్కువగా తెరపై చూడాలనుకుంటే.. నేను విజయం సాధించగలనని భావిస్తే.. సినిమాల్లో కొనసాగుతాను-అని తెలివిగా మాట్లాడింది కంగన. నేను రాజకీయాల్లో ఎక్కువ విజయాన్ని సాధించానని.. ఈ విభాగంలో మరింత అవసరం అవుతానని ప్రజల భావిస్తే... మనకు అవసరమైన గౌరవం, విలువ దక్కిన చోటికి మనం వెళ్తాము. నా జీవితాన్ని నేను నిర్ణయించుకుంటాను. నేను ఇక్కడ ఉండాలా లేదా అక్కడకు వెళ్లాలా? అనేది ప్రజలే నిర్ణయిస్తారు. నేను అవసరమైన చోట ఎక్కడైనా బాగానే ఉన్నాను! అని కంగన చెప్పింది. ఎమర్జెన్సీ తర్వాత కంగనా ఇంకా తదుపరి సినిమాని ప్రకటించలేదు. ఈ చిత్రం సెప్టెంబరులో విడుదల కానుంది. 1975 నుండి 1977 మధ్య కాలంలో భారతదేశంలోని ఎమర్జెన్సీ సమయంలో ఏం జరిగింది? అన్నది తెరపై చూపిస్తున్నారు. ఈ చిత్రంలో కంగనా ఇందిరా గాంధీ పాత్రను పోషించారు. ఈ చిత్రంలో కంగనా నటించడమే కాకుండా స్వయంగా ఈ ప్రాజెక్ట్‌కి దర్శకత్వం వహించింది.

**Publisher, Printer, Owner Bollepaka Rajesh,** H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State. Printed at Amulya publications & printers and graphics. Place of Publication H.No. 2-19/1, (v) Thatikayala, (m) Dharmasagar, Hanmakonda (Dist) Telangana State, Pin code : 506151. **Editor : Bollepaka Rajesh.**
**9493669669**